అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 02 జులై 2023

పుస్తకాలు బహూకరణ

నవతెలంగాణ-అర్వపల్లి

1988-89 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజిరెడ్డిగూడెం పాఠశాలకు చెందిన వట్టికోట ఆళ్వారుస్వామి గ్రంథాలయానికి పుస్తకాలను శనివారం బహూకరించారు. పూర్వ విద్యార్థులైన ధర్మారపు వెంకటయ్య, దాసరి సోమయ్య మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞానాన్ని అందించే నేస్తాలు, పుస్తకపఠనం వలన ప్రపంచజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చన్నారు. మంచిపుస్తకాల వలన జ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.తబితా, పూర్వవిద్యార్థులు పెద్ది శ్రీనివాస్, పగిళ్ల సైదులు, మాచర్ల మల్లికార్జున చారి, మాచర్ల శ్రీనివాసచారి, ఏలె వెంకన్న, కుంభం వెంకన్న, ఉపాధ్యాయులు నాయిని మంజుల, కేసీ.వెంకట్‌రెడ్డి, ముత్యం ఉమా,పి.ప్రసన్నకుమారి, నోముల వెంకటేశ్వర్లు, లింగమల్లు, మామిడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని బోయినపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కమలమ్మ భర్త లక్ష్మణ్ నాయక్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కట్ట శ్రీకాంత్ గౌడ్ ,మోటె వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

30 ఏండ్లకు పైగా..
మురుగునీటి సరఫరా



- పశువులు, పందులు కూడా తాగడానికి ఇష్టపడనివైనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

30 ఏండ్లకు పైగా హుజూర్‌నగర్ ప్రజలకు బేతవోలుచెరువులోని కలుషిత మురుగునీటి పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ సరఫరా చేస్తుంది.ఈనీటిని కనీసం పందులు, పశువులు కూడా తాగడం లేదు.ఈ విషయమై ప్రజలు ఎన్ని ఆందోళనలు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయింది.హుజూర్‌నగర్ గ్రామపంచాయతీ నుండి మేజర్ గ్రామపంచాయతీ అనంతరం తదుపరి మున్సిపాలిటీగా మారినప్పటికీ పట్టణంలో ప్రజలకు తాగునీటి సరఫరా వ్యవస్థలో మార్పు రాలేదు.ఇప్పటికి హుజూర్‌నగర్ పట్టణానికి 10కిలోమీటర్ల పైచిలుకు ఉన్న బేతవోలుచెరువు నుండి పట్టణంలోని 75శాతం పైగా మురికి నీటిని తాగునీటిగా సరఫరా చేస్తున్నారు ప్రజలకు సరఫరా చేస్తున్నారు.బేతవోలు గ్రామ వద్ద ఆ నీటిని ఆ గ్రామ రైతులు వేసవిలో పశువులకు కూడా తాగించడానికి కూడా ఇష్టపడరు. ఆ నీటిని హుజూర్‌నగర్‌కు సరఫరా చేస్తున్నారు.ప్రజలు ఈ నీటిని గత్యంతరం లేక తాగుతుండడంతో ప్రాణాంతకమైన జబ్బులు వస్తుందని వైద్యరంగ నిపుణులు పేర్కొంటున్నారు. వివిధ రోగాల బారిన పడి అర్ధాంతరంగా ప్రాణాలు వదులుతున్నారు.జబ్బులు వచ్చిన తర్వాత లక్షల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లినప్పటికీ ప్రాణాలు నిలవడం లేదు. ఈ మురికి రంగు మారిన కలుషితమైన నీటిని మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది మరుగుదొడ్ల కూడా ఉపయోగించడానికి ఇష్టపడరు.కాళ్ళ, చేతులు శుభ్రం చేసుకోవడానికి కూడా వాళ్ళు ఇష్టపడరు.కాళ్ళ,చేతులు కడుక్కోవడం వల్ల దురద వస్తుందని పేర్కొంటున్నారు.మంచినీటి సమస్య తీర్చాలని ఎంపీ జయపాల్ రెడ్డి ఉన్న సమయంలో మట్టపల్లి వద్ద నుండి కృష్ణానది నుండి హుజూర్‌నగర్ పట్టణానికి మంచినీటి సరఫరా చేయటానికి సుమారు 5 కోట్లకు పైగా రూపాయలు వెచ్చించి పైపులైన నిర్మాణం మోటర్ వేయించారు.కొంతకాలం అరకొరగా మట్టపల్లి వద్దనున్న కృష్ణానది నుండి మంచినీరు వచ్చినప్పటికీ ఆ తదుపరి వివిధ కారణాలతో నీటి సరఫరా అర్ధాంతరంగా ఆగిపోయింది.పట్టణ మున్సిపాలిటీ పాలకవర్గం పట్టణంలో ప్రధాన సమస్య అయిన తాగునీటి సమస్యపై శ్రద్ధ వహించలేదు. 30 సంవత్సరాలకు పైగా ప్రతిఐదేండ్లకోసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంపీపీలు,జెడ్పీటీసీలు, మున్సిపల్ పాలకవర్గం వస్తుంది.పదవీకాలం పూర్తయిన తర్వాత పోతున్నారు కానీ మంచినీటి వ్యవస్థపై ఏ పాలకవర్గం పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదు.ఆ సమస్యపై పోరాటం చేయలేదు.ఎన్నికలప్పుడు ఓటర్లకు పోటీ పడి డబ్బులు పంచడం అధికారంలోకి రావడం మళ్ళీ పంచిన డబ్బులను సంపాదించుకుంటున్నారే తప్ప ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.మున్సిపాలిటీలో ఇసుకతో ఫిల్టర్‌బెడ్ ఏర్పాటు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ప్రతి ఆరు నెలలకోసారి ఫిల్టర్‌బెడ్‌పై ఉన్న నాచును. మురికిని తొలగించాలి.రెండు లేక మూడు సంవత్సరాలకు ఒకసారి ఇసుకను పూర్తిస్థాయిలో తీసివేసి మళ్లీ కొత్తగా ఇసుకపోయాలి.అది జరగకపోవడంతో యథావిధిగా బేతవోలు చెరువు నీరు నాచు మురికి దుర్వాసనతో సరఫరా అవుతున్నది.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడ కూడా లేని విధంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుంది తప్ప నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్‌లో మిషన్ భగీరథ నీరు 10 రోజులకొకసారి కూడా సరఫరా కాకపోవడం దురదృష్టకరం.మిషన్‌భగీరథకు సంబంధించిన చిన్న పెద్దట్యాంకులు 10 వరకు నిర్మాణం చేశారు. నేటి సరఫరా లేక అలంకారప్రాయంగా మిగిలాయి.హుజూర్‌నగర్ పట్టణానికి మిషన్‌భగీరథ నీరు మిర్యాలగూడ వద్ద ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ నుండి రావాల్సి ఉంది అది ఏనాడు కూడా సక్రమంగా సరఫరా కాదు.గత్యంతరం లేక ఆర్థికంగా స్థోమత ఉన్న వారు ఊరిలో సరఫరా చేస్తున్న ఫిల్టర్ నీటిని క్యాన్ ఒకటి 15 రూపాయల చొప్పున కొనుగోలు చేసి తాగుతున్నారు.ఆర్థికస్థోమత లేనివారు బేతవోలు నుండి సరఫరా అయ్యే మురికినీరే తాగాల్సి వస్తుంది.ఊళ్లో రోడ్లన్నింటిని కూడా తవ్వి మిషన్ భగీరథ నల్లా కలెక్షన్ ఏర్పాటు చేశారు.కానీ ఆ నల్లాల ద్వారా రోడ్లు డ్యామేజ్ అయ్యాయే తప్ప నీటి సరఫరా మాత్రం కావడం లేదు.ఈ విషయమై పట్టణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్ అధికారులు సమిష్టిగా యుద్ధప్రతిపాదికన పట్టణ ప్రజలకు కావాల్సిన నీటి సరఫరాపై దృష్టి సారించడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంచినీటి సరఫరా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ధైర్యం ఉంటే పంచాయతీరాజ్ శాఖ మంత్రి విచారణకు రావాలి
టీచర్స్‌కాలనీ నివాసి -ఎంఎస్ఎస్ రాజు



హుజూర్‌నగర్ పట్టణంలో కోట్లాది రూపాయలు వెచ్చించి మిషన్ భగీరథ ట్యాంకులు నిర్మించి పైపులైన్లు ఏర్పాటు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.వేసవిలో నెలకు ఒక్కసారి కూడా మిషన్ భగీరథ నీళ్ల రాలేదు.ధైర్యం ఉన్నట్లయితే పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్షేత్ర సాయి విచారణకు రావా సవాల్ విసిరారు. మిర్యాలగూడ వద్ద అవంతీపురంలో ఉన్న వాటర్ పంపింగ్ మోటర్లు నాసిరకం కొనుగోలు చేయడంతోనే నీరు సరఫరా కావడంలేదన్న అపవాదు ఉంది.ఏది ఏమైనప్పటికీ పూర్తిగా విఫలమైందని చెప్పొచ్చు.

మిషన్ భగీరథ పథకం పూర్తిగా వైఫల్యం
సారెడ్డి ప్రతాప్‌రెడ్డి-ఎన్‌జీఓ కాలనీ హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ మున్సి పాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నేరుగా ప్రజలు 15 రూపాయలు వెచ్చించి నిత్యం ప్యూరిఫైడ్ వాటర్ కొనుగోలు చేసి తాగుతున్నారు. అధికారంలో ఉన్న నాయకులు ఏ సమావేశం జరిగిన మిషన్ భగీరథ పథకం దేశానికి ఆదర్శం ఇంటింటికి నిరుస్తున్నామని గోపాలు చెప్పుకుంటున్నారు.కానీ అది ఆచరణలో విజయవంతం కాలేదు. నియోజకవర్గకేంద్రమైన హుజూర్‌నగర్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది.మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు నీటిసమస్యను వెంటనే పరిష్కరించాలి

స్కీం ఉద్దేశమే విఫలమైంది
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి-పోషణబోయిన హుస్సేన్



మిషన్ భగీరథ స్కీం ఉద్దేశం పూర్తిగా విఫలమైంది. ఇంటింటికి బండి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల వద్దకు ఓట్లు అడగడానికి రమ్మని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి ఆ సవాల్‌ను స్వీకరించి హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోనూ, నియోజకవర్గ కేంద్రంలోనూ మిషన్ భగీరథ పై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ప్రతినిత్యం మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలి.అధికారుల పర్యవేక్షణ లేదు వారి వద్ద సరియైన సమాధానం లేదు.దీనివల్ల ప్రజలకు ప్రయోజనం లేదు.

ఫిల్టర్‌బెడ్‌లో ఇసుకను త్వరలో మార్చుతాం
హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్- ఎన్.వెంకటేశ్వర్లు

బేతవోలు చెరువు ద్వారా సరఫరా అయ్యే నీటిని శుద్ధి చేయటానికి హుజూర్నగర్ మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన ఏర్పాటుచేసిన ఫిల్టర్ బెడ్లలో త్వరలో మార్చుతాం.ఇసుక మార్చడానికి ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ 20 లక్షలు తీర్మానం చేసిందని త్వరలో టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభిస్తాం.

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు
సీపీఐ పట్టణ కార్యదర్శి -గుండు వెంకటేశ్వర్లు



నియోజకవర్గ కేంద్రంలో కొన్నేండ్లుగా 80 శాతానికి పైగా బీద ఊరు నుండే సరఫరా మురుగు దుర్వా సన, నీరురంగు మారిన నీరు వస్తుంది. మిషన్ భగీరథ ద్వారా నైనా పట్టణ ప్రజల దాహార్తి తీరుతుందని ఆశించాం.కానీ ఫలితం లేకుండా పోయింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ నిరసనలు చేపట్టి నప్పటికీ ఫలితం శూన్యం. ఇప్పటికైనా ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలి.



పోడు పత్రాలు అందరికీ ఇవ్వకపోతే మరో పోరాటం

- బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తాం
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎంకేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం పోడుభూముల పత్రాలు అర్హులైన వారందరికీ ఇవ్వాలని, లేకపోతే మరో పోరాటము చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు.శనివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11 లక్షల ఎకరాల అటవీ భూములను 4.25 లక్షల మందికి హక్కు పత్రాలు ఇస్తామని కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు.ఇప్పుడు లక్షన్నర మందికి సుమారు 4.06 లక్షల ఎకరాలను మాత్రమే పంపిణీ చేసిందికు సిద్ధమయ్యారని, అది సరికాదన్నారు.గిరిజనేతరులు సుమారు లక్షన్నర మంది ఉన్నారని, ఎన్నో ఏళ్లుగా భూమిని సాగు చేసుకుంటు జీవిస్తున్నారని చెప్పారు.వారికి కూడా పోడుహక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పోడుపత్రాలు అందించి న్యాయం చేయాలన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాలను పంపిణీ చేశారని ఇప్పుడు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. చెప్పిన దానిలో 50 శాతం కూడా పోడుపత్రాలు అందించడం లేదని విమర్శించారు.సాగులో ఉన్న రైతులందరికీ రైతుబంధు, రైతు బీమా వస్తుందని, వారందరికీ పోడు హక్కుల పత్రాలు అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లాలో 2928 మందికి 5578 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో 84 మందికి 84 ఎకరాలు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 2005 మందికి 213 ఎకరాలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఒకే విధానంతో ముందుకెళ్లాని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.ఓట్లు, సీట్ల కోసం, ఇతర పార్టీల కోసం వెంపర్లారడం చేయడం లేదన్నారు.బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీలతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారితో కలిసి ఉద్యమాలు చేస్తామన్నారు.బీఆర్ఎస్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తే ఆ పార్టీకి వామపక్షాలు దూరమవుతాయని తెలిపారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా కలిసి రావాలని కేసీఆర్ కోరడంతోనే మద్దతిచ్చామని, తమ సహకారంతోనే మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని గుర్తు చేశారు.అలా సహకరించకపోతే బీజేపీ గెలిచేదని అలా గెలిస్తే రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారిపోయేవన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయేదని చెప్పారు.భవిష్యత్‌లో కూడా కలిసి పనిచేస్తామని కేసీఆర్ అనేక సభల్లో చెప్పారని, దానికి కట్టుబడి ఉండాలని సూచించారు.ఉమ్మడి నల్గొండ ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు.ఈ రెండు జిల్లాల్లో వామపక్షాలు బలంగా ఉన్నాయని చెప్పారు బలమున్న నియోజకవర్గాలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నామని, ఈ విషయాలను కేసీఆర్ గుర్తుంచుకోవాలని చెప్పారు.మరి కొన్ని రోజులు వేచి చూస్తామని బలమైన ఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేస్తామన్నారు.కేసీఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలంటే ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని కోరారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అప్పుడే వంద సీట్లు సాధించి అధికారంలోకి వస్తారని చెప్పారు.ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి,రెమిడాల పరుశరాములు,భావండ్ల పాండు, పిల్లుట్ల సైదులు, రామారావు, సోమయ్య, జగన్‌నాయక్ తదితరులుపాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష

- చండూరులో నలుగురు అభ్యర్థులను వెనక్కి
- చౌటుప్పల్‌లో ఒక్క నిమిషం ఆలస్యంతో అనుమతి నిరాకరణ

నవతెలంగాణ- నల్గొండకలెక్టరేట్



జిల్లాలో శనివారం నిర్వహించినగ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పరీక్షల నిర్వహణకు 2220 మంది ఇన్విజిలేటర్‌లు,188 మంది లైజన్ అధికారులు,38 రూట్ అధికారులు విధులు నిర్వహించారని,400 మంది పోలీస్ సిబ్బంది ఎటువంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి రెండు మండలాలకు జిల్లా అధికారులను చీఫ్ కో ఆర్డినేటర్ లుగా నియమించి పర్యవేక్షణ చేసినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ఉదయం 6 గంటల నుండి ఆర్టీసీ బస్సు లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి 188 పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు,పరీక్ష కేంద్రం వద్ద హల్ టికెట్,గుర్తింపు కార్డ్ తనిఖీ చేసేందుకు ప్రతి 50 మందికి ఒక అధికారిని నియమించినట్లు, మహిళ అభ్యర్థులను తనిఖీ చేయుటకు ఆశా,అంగన్వాడీ వర్కర్లను పరీక్ష కేంద్రం లలో విధులు కేటాయింపు చేసి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

పరీక్షకు హాజరు శాతం

జిల్లా వ్యాప్తంగా 188 పరీక్షా కేంద్రాలకు మొత్తం 53,208 మంది అభ్యర్థులను కేటాయించారన్నారు. కేటాయించిన అభ్యర్థులలో ఉదయం జరిగిన పరీక్షకు 42,469 మంది హాజరు కాగా, 10,739 మంది గైరహాజరైనట్లు తెలిపారు. మొత్తము 79.82 శాతం హాజరు శాతం నమోదు జరిగిందన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన రెండవ పేపర్ కు 42,353 మంది అభ్యర్థులు హాజరయ్యారని,10855 మంది గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు. 79.60 హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్

జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి తిప్పర్తి లో టీఎస్ మోడల్ స్కూల్లో,నల్గొండ పట్టణం మిర్యాలగూడ రోడ్డు లో శ్రీ ఆదిత్య హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను,అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఎన్.జి.కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

చండూరు : చండూరు మున్సిపల్ కేంద్రంలోని మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో పరీక్ష రాస్తున్న కొంతమంది అభ్యర్థులను మధ్యలో నలుగురిని ఆపి బయటకు పంపించారు. వారి వద్ద సరైన గుర్తింపు కార్డు లేకపోవడంతో అధికారులు గుర్తించి వారిని బయటకు పంపించారు. గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని టీ ఎస్పీ పిఎస్సి సూచించినా అభ్యర్థులు మాత్రం నిర్లక్ష్యం వహించారు. చండూర్‌లో 6 సెంటర్‌లు ఏర్పాటు చేశారు. జెడ్పీహెచ్ఎస్ ,సన్ షైన్,గాంధీజీ, మరియానికేతన్, గీతా విద్యాలయం, కృష్ణవేణి స్కూళ్లలో గ్రూప్-4 పరీక్ష నిర్వహించారు. 1564 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 428 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. తహసిల్దార్ అర్చన రెడ్డి పర్యవేక్షణలో జరిగింది.

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని కృష్ణవేణి స్కూల్ సెంటర్ కోసం లొకేషన్ సెట్‌చేసుకొని పరీక్ష రాయడం కోసం వచ్చిన గ్రూప్-4 అభ్యర్థిని పాత కృష్ణవేణి లొకేషన్ వద్దకు తీసుకెళ్లింది. అక్కడ కంగుతిన్న అభ్యర్థి మళ్లీ సెంటర్ వద్దకు వెళ్లే సరికి నిమిషం ఆలస్యం కావడంతో పరీక్షలకు అధికారులు అనుమతిని నిరాకరించారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో గ్రూప్4 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 240 మందికి గాను 184 మంది హాజరయ్యారు 56 మంది గైర్హాజరయ్యారు.జెఎంజె హైస్కూల్లో 3 వందల 60 మందికి గాను, 291 మంది హాజరయ్యారు 69 మంది గైర్హాజరయ్యారు. ఎస్ఆర్‌కెవి పాఠశాలలో 192 మంది గాను , 129 మంది హాజరయ్యారు. ఏకశిలా విద్యాలయంలో 264 మంది గాను 176 మంది హాజరయ్యారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో240 గాను 188 మంది హాజరయ్యారు. 52 మంది గైర్హాజరయ్యారు. టి డబ్ల్యు ఎస్ఆర్‌జేసీ లో140మంది గాను 170 మంది పరీక్షలకు హాజరయ్యారు. 70 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

భూదాన్ పోచంపల్లి : మండల వ్యాప్తంగా శనివారం జరిగిన గ్రూప్ ఫోర్ ఎగ్జామ్ లో భాగంగా సెయింట్‌మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో 672 అభ్యర్థులకు గాను 508మంది హాజరు 164 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో 720 మంది అభ్యర్థులకు 569 మంది హాజరుకాగా 151 మంది గైర్హాజరయ్యారు.ఆదర్శ పాఠశాలలు 288 మందికి 213 మంది పరీక్షకు హాజరుకాగా 75 మంది మంది గైర్హాజరయ్యారని ఎమ్మార్వో వీరా బాయ్ తెలిపారు.ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి పరీక్షలను కేంద్రాలను సందర్శించారు.

కోదాడరూరల్: పట్టణంలోని 23 కేంద్రాలలో గ్రూప్-4 పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. 9 గంటల 45 నిమిషాల వరకు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం ఇద్దరు, ఎస్వీ జూనియర్ కళాశాలలో ఒక్కరు, ఎస్సార్ ప్రైమ్ పాఠశాలలో ఉదయం ఒకరు మధ్యాహ్నం ఒకరు ఆలస్యంగా అభ్యర్థులు పరీక్షాకేంద్రానికి రావడంతో అధికారులు అనుమతించకపోవడంతో వెనుదిరిగి వెళ్ళారు.పరీక్షాకేంద్రాల్లో 144 సెక్షన్ విధించడంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు.పరీక్షాకేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు.అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేసి అభ్యర్థులను పరీక్ష సెంటర్లలోకి పంపించారు.పరీక్షా కేంద్రాలను డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, ఎస్వీ డిగ్రీ కళాశాలలో తనిఖీ చేశారు.పరీక్ష ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

భువనగిరిలో డయాగ్నస్టిక్, రేడియోలజీ,పాథాలాజీ హబ్

- వర్చువల్‌గా ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు

నవతెలంగాణ - భువనగిరి



తెలంగాణ డయాగ్నస్టిక్ జిల్లా రేడియాలజీ , పాథాలజీ హబ్ ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వర్చువల్ విధానం ద్వారా శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ ఈ హబ్ ద్వారా 134 రకముల పాథాలజీ పరీక్షలు, ఉన్నతస్థాయి అల్ట్రాసౌండి స్కానింగ్ పరీక్షలు, ఎక్రే, మామోగ్రఫి, ఈసీజీ పరీక్షలు నేటి నుండి ప్రజలందరికి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి రెడ్డి సమకూర్చన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్మెన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రోథమిక ఆరోగ్య కేంద్రముల నుండి పాథాలజీ (రక్త, మల మూత్ర నమూనాలను సేకరించడానికి, "ఏ" వాహనములను సమకూర్చినట్లు తెలిపారు. ఈ పరీక్షా ఫలితాలను ఆన్లైన్ లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు , సంబందిత రోగులకు వ్యక్తిగతంగా లేక ఫోన్ ఎస్ఎంఎస్ ద్వారా పంపించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు , జిల్లా గ్రంథాలయ చైర్మెన్. జడల అనురేందర్ ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య , జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. ఎ. కె. చిన్నా నాయక్ , జిల్లా వైద్య ఆరోగ్ర శాఖ అధికారి కే మల్లికార్జునరావు ఎల్ యశోద , అధికారులు, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'కుంభం నాయకత్వంలోనే పనిచేస్తుంది'

నవతెలంగాణ - భువనగిరి

డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. నాయకత్వంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అంతా ఐక్యతతో పని చేస్తూ ముందుకు పోతుందని జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక రహదారి బంగ్లాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీస్కుంట్ల సత్యనారాయణ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 39 ఏండ్లుగా భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ కొద్దిపాటి ఓట్లతో పరాజయం పాలవుతుందన్నారు. కొద్దిపాటి లోపం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని సరి చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండఎంపీపీ. నూతి రమేష్, భువనగిరి మండల అధ్యక్షుడు కోట స్వామి, బీబీనగర్, సత్తిరెడ్డి, వలిగొండ మండల అధ్యక్షుడు- పాశం సత్తిరెడ్డి, పోచంపల్లి మండల అ్యక్షుడు పక మల్లేష్ మహిళ అధ్యక్షురాలు పిట్టల రజిత, కౌన్సిలర్ సలావుద్దీన్,కృష్ణయాదవ్ , కైరంకొండ వెంకటేష్ , డీసీసీ కార్యదర్శి మాజార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో విద్యావ్యాపారం అరికట్టాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

నవతెలంగాణ- వలిగొండ



ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యావ్యాపారాన్ని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా వలిగొండ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలిగొండ మండల కేంద్రంలో నడుస్తున్న ప్రయివేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్స్ పేరుతో వేలకు వేలుగా వ్యాపారంగా మార్చి పుస్తకాలు అమ్ముతున్న పరిస్థి ఉందన్నారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల కార్యదర్శి వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఫర్దిన్ సంజయ్ సాయి తదితరులు పాల్గొన్నారు .

సాగర్‌లో ప్రశాంతంగా గ్రూప్-4పరీక్ష

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీలో ప్రశాంతంగా గ్రూప్-4పరీక్షలు నాగార్జున సాగర్ హిల్ కాలనీ , ఫైలాన్ కాలనీ లో మొత్తం 5 సెంటర్లల్లో పరీక్షలు నిర్వహించారు.మొత్తం 1320 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా అందులో 973 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు.మిగతా 347 మంది అభ్యర్థులు హాజరు కాలేదు.ఉదయం 8.15 నుండి అభ్యర్థులను కళాశాల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాల్‌కు పంపించారు.

వేడుకున్నా ప్రయోజనం లేదు..రాజేశ్వరి,గ్రూప్-4 అభ్యర్థి

సుదూర ప్రాంతం నుండి సరైన బస్సు సౌకర్యం లేక ఆలస్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు.సమయం దాటిన తర్వాత పరీక్షహాల్‌కు పంపించాల్సిందిగా అక్కడున్న సిబ్బందిని వేడుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది.

ఏం సాధించారని గిరిజన దినోత్సవం జరుపుకోవాలి

పెద్దవూర :తెలంగాణ రాష్ట్రం వస్తే గిరిజనులకు ఇస్తామన్నఏ ఒక్కహామీకూడా అమలు చేయక గిరిజన తండాలపై సవతి తల్లి ప్రేమ చూవు తున్నారని ఏమి సాధించారని గిరిజన దినోత్సవం జరుపుకోవాలని వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షులు చింతపల్లి రాజశేఖర్ ప్రశ్నించారు.శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఏ తండాలకైనా బైటికి రోడ్లు,లింకు రోడ్లు వేశారా అని ప్రశ్నించారు.ఇప్పటికి తాగడానికి నీళ్ళులేని దయనీయ పరిస్థితి నెలకొందన్నారు.విద్య, వైద్యసదుపాయాలు లేక తండాలు వెనుకబడి ఉన్నాయని తెలిపారు.తండాలలో మౌలిక సదుపాయాలు లేక,కరువుతో అల్లాడిపోతుంటే ఇలాంటి పరిస్థితుల్లో తండాలలో గిరిజన దినోత్సవాలు జరుపుకోవాలని ప్రశ్నించారు.ప్రతిగ్రామపంచాయతీకీ కోటి రూపాయల బడ్జెట్ కేటాయించి తండా డెవలప్‌మెంట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యకు ప్రాధాన్యతమిస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్

నవతెలంగాణ-పెద్దవూర



మండలపరిధిలోని పొట్టివానితండా గ్రామంలోని ఐఐటీ నీట్‌లో ఆలిండియా 196వ రాంక్ సాధించిన రమావత్ శివాజీకి పైచదువుల కోసం ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకొని కుటుంబానికి అండగా నేనున్నాను అంటూ ముందుకు వచ్చి బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాండురంగారెడ్డి శనివారం శివాజీ ఇంటికి వెళ్లి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పొట్టివాని తండా సర్పంచ్ విజయబాలవద్ధి రాజు, ఉపసర్పంచ్ దస్రు, వార్డుసభ్యులు బాలునాయక్, అశోక్,పాల్తి శ్రీనివాస్,చింతపల్లి సర్పంచ్ సంజీవరెడ్డి, తిరుమలగిరిసాగర్ వైస్ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి,బుర్రి రాంరెడ్డి,కొంపల్లి ముస్తఫ, సర్పంచులు జనార్దన్‌రెడ్డి, సుంకిశాలజ్యోతి రామకృష్ణ, శ్రీనాథ్, ప్రసాద్,కోటేశ్, రమేశ్, భాస్కర్‌రెడ్డి, లింగస్వామి, శ్రీనివాస్‌నాయక్, ఫౌండేషన్ కోఆర్డినేటర్ లింగయ్య, ఇన్‌చార్జి అశోక్ పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వడదెబ్బ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురయ్యారు శనివారం స్థానిక వైద్యుడు కట్టగూరి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తిని పరీక్షించారు. చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్నాడు.

పేదలకు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున పంపిణీ చేయాలని, రేపు జరుగు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మన్నెం



బీక్షం పిలుపునిచ్చారు. శనివారం తిప్పర్తి సెంటర్ లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 3న జరిగే కలెక్టరేట్ ధర్నా కు సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని అవి పెరుగుతున్న సిమెంటు, స్టీలు, ఇటికలు, వర్కర్ చార్జీల ధరలకు ఏమాత్రం సరిపోవని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద పేదల ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, ఆకిటి లింగయ్య, మహిళల సంఘం నాయకురాలు జంజిరాల ఉమా, గీత సంఘం మండల అధ్యక్షులు రోట్టెల జానయ్య, సత్తయ్య, నాగయ్య, నరాల వెంకన్న, కాశిరాములు, శ్రీను, మదు, చిన్న లింగయ్య వీరయ్య, సైదులు, అంజయ్య, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

పేదల వద్దకే కార్పొరేట్ స్థాయి వైద్యం

- **ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

నవతెలంగాణ-చింతపల్లి



పేదల వద్దకే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు.శనివారం చింతపల్లి మండలం వింజమూరి గ్రామంలో పల్లె దవాఖానను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్టు తెలిపారు.పేద ప్రజల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వ ఏటా రూ.100 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు.రోగం రాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.పేదలకు అత్యున్నత వైద్యం నేడు తెలంగాణలో ఆరోగ్య శ్రీలో ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి,ఎంపీపీ కొండూరు భవాని పవన్,స్థానిక సర్పంచ్ దండేటికార్ లలితాబాయి మోహన్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,రైతుబంధు మండలఅధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి,ప్రదాన కార్యదర్శి ఉజ్ నరేందర్‌రావు,వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి, ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్,ఉజ్జిని రఘురాంరావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య మహిళా అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతిరెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరెకంటి మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య,బీఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రం యాదవ్, దండేటికార్‌ప్రసాద్, దండేటికార్ మోహన్,కుంభం శ్రీశైలంగౌడ్,బిచ్యనాయక్,చందర్‌నాయక్,ఈరటి మల్లేష్,కేశగోని రవీందర్, బాదేపల్లి పులిరాజు,ఆలంపల్లి వెంకటయ్య,కేతావత్ జగన్ నాయక్,కాయితి బచ్చిరెడ్డి,దాసరి తిరుపతయ్య,గంటెల ఆంజనేయులు,అశోక్,ఆంగోతు రవి,గ్రామ శాఖ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య,రాములు,ఎండి.ఖాలేద్, సిమర్ల శ్రీనుయాదవ్,రాములు,వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం


నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు హేమలత, శిరీష, అరుణ, వెంకట రమణ, సుశ్రుత, శోభారాణి, కృష్ణవేణి, శ్రీకాంత్, రాజేశ్వర్ రెడ్డి, ప్రభుదాస్, మాధవి, సీనియర్ వైద్యులు వై మోహన్ రెడ్డి ఆర్ వీరబ్రహ్మం లను సన్మానించారు.అనంతరం ప్రభుత్వ ఆసు పత్రిలోని రోగులకు బ్రెడ్ పంపించేశారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ హేమలత, డిస్టిక్ చైర్మన్ బొల్లం కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ రావిరాల అశోక్ , వైస్ ప్రెసిడెంట్లు సూర్యచంద్రరావు, ఉప్పల సంతోష్ కుమార్, రేపాల సతీష్, ప్రధాన కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరకాంతం నారాయణరెడ్డి, పూర్వాధ్యక్షులు గుర్రం అంతయ్య పాల్గొన్నారు.

వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి



సైదిరెడ్డి అన్నారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుషఖ్ గుప్తాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ను 134 రకాల పరీక్షల అప్ గ్రేడేషన్ హబ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటిండెంట్ లచ్చినాయక్, ప్రిన్సిపల్ రాజకుమారి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, ఊట్కూరి వెంకట్ రెడ్డి, ఎడ్ల శ్రీను, గోగుల శ్రీనివాస్, పబ్బు సాయిశ్రీ, సందీప్ గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్ పంపిణీ

నాగార్జునసాగర్: ఫైలాన్ కాలనీ,హిల్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 300 మంది నిరుపేద విద్యార్థులకు ఆయన శనివారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేసి మాట్లాడారు.విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని అన్నారు.మనకు ఉన్న దాంట్లో కొంతైనా ఇతరులకు సహాయం చేయడంలోనే నిజమైనా సంతృప్తి లభిస్తుందని అన్నారు. నిరుపేదలకు సహాయం చేయడంలో బుసిరెడ్డి పౌండేషన్ ముందు వరుసలో ఉంటుందని అన్నారు.నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బూసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న దేవాలయాలకు ఆర్థిక సహాయం, ఎండకాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా మజ్జిగ మరియు రాగి జావా ను పంపిణీ,ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పై చదువులకు ఆర్థిక సహాయం, బికె పహాడ్ గ్రామంలో ఈదురు గాలులతో నిరాస్యులైన 40 కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో సాగర్ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ,ఎస్.సి సెల్ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్,నాని, అంకమ్మ రాజు,గిరి,రాము,బుజ్జి, విష్ణు,మంద కిషోర్, మైనంపల్లి రమణ,మురళి, తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి,బుర్రి రామిరెడ్డి,కొంపల్లి ముస్తఫ,నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,సుంకిశాల సర్పంచ్ కెశావత్ జ్యోతి రామకృష్ణ(సర్పంచ్), శ్రీనాథ్, ప్రసాద్, కొటేష్,రమేష్, భాస్కర్ రెడ్డి,లింగస్వామి, పాల్తీతండా శ్రీనివాస్ నాయక్,బాలు నాయక్ పలువురు పాల్గొన్నారు.

3న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి

- **రైతు సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి కందాల ప్రమీల**

నవతెలంగాణ-నకిరేకల్

ఇండ్లు ,ఇండ్ల స్థలాల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జులై 3న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల కోరారు శనివారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఇవ్వాలన్నారు. పెరిగిన ధరల వల్ల పేదలు సొంత ఇంటి కల నెరవేరే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములను పేదలకు ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, సిఐటియు జిల్లా నాయకులు వంటపాక వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు యానాల కృష్ణారెడ్డి, బి ప్రకాష్ రావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు వంటపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, సిఐటియు నాయకులు గంధ మల్ల బాలస్వామి, పిఎన్ఎం నాయకులు ఆదిమల్ల శ్రీను పాల్గొన్నారు.

శాలిగౌరారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఈ నెల 3 న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల కోరారు. శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలందరూ ధర్నాలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చలకాని మల్లయ్య, గుత్తా వెంకట రెడ్డి, డేంకల లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మక్క బుచ్చి రాములు, సతీష్, బట్ట లింగ ప్రసాద్, ఎం విజయ్, పెరుమండ్ల శీను పాల్గొన్నారు.

దామరచర్ల: అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్న వేలాదిమందికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళునిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాలోత్ వినోద్‌నాయక్ కోరారు.దామరచర్ల మండలకేంద్రంలో శనివారం నిర్వహించిన ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎంతోకాలంగా



నకిరేకల్‌లో...

మండలంలో వేలాదిమంది పేదలకు కనీసం ఇండ్లు కూడా లేవన్నారు.రోజంతా శ్రమటోర్చినా తిండి తిప్పలకే సరిపోతుండడంతో నిలువ నిడలేకుండాపోయిందని చెప్పారు.కొందరికి స్థలం వున్నా ఇండ్లు కట్టించుకునే స్థోమతలేక అద్దె ఇండ్లలోనే కాలం వెల్లదీస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం వారి గూర్చి పట్టించుకున్న పాపానపోలేదన్నారు..ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పాపానాయక్,దయానంద్, ఖాజా, ఎర్రనాయక్,కోటిరెడ్డి, బాలసైదులు తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు: ఈ నెల 3న తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ఇండ్లు ఇండస్థలాలు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షులుకుంచం శేఖర్, కేవీపీఎస్ నాయకులు వింజమూరి పుల్లయ్య పాల్గొన్నారు.

నాంపల్లి: ఈనెల 3న జరుగు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు.మండలకేంద్రంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక మండల కమిటీ సమావేశం నిర్వహించారు. జులై 3న జరుగు కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వాషిపాక ముత్తిలింగం, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, కె.వెంకటయ్య, ఆర్.రాజు, యాదమ్మ, అలివేలు, సైదులు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరపాలి

- **విత్తనాలు పంపిణీ చేయాలి**
- **రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం**

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లాలోని మర్రిగూడ మండలం పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సబ్సిడీ విత్తనాలను రైతులకు అందించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం డిమాండ్ చేశారు. అక్రమాలపై విచారణ జరపాలని, విత్తనాలను వెంటనే రైతులకు అందజేయాలని కోరుతూ కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి ఆన్లైన్లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిగూడ మండలం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో కాంట వేసిన ధాన్యానికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా క్వింటాలకు 10 కేజీల చొప్పున తగ్గిస్తూ మిగతా వాటికి మాత్రమే డబ్బులను చెల్లిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో ఒక్కొక్క రైతు 20 నుంచి 50 వేల రూపాయల వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. విషయంపై వెంటనే విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ 20 రోజుల నుండి రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు. విషయంపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని రైతులు గత 20 రోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ఉండడంతో అధికారులు వ్యవసాయ కార్యాలయానికి తాళాలు వేశారని తెలిపారు. దీంతో కార్యాలయంలో 34 బ్యాగుల జిలుగ, 3 జీనువులు బ్యాగులు మిగిలి ఉన్నాయని అన్నారు. వెంటనే రైతులకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మర్రిగూడ మండల కమిటీ నాయకులు ఏర్పుల యాదయ్య, నీలకంఠం రాములు, కొట్టెం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, హనుమంతు, విజయలక్ష్మి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ నల్ల యాదయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు,ఏపీఓ వెంకటేశం,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ 68వ వార్షికోత్సవం



నవతెలంగాణ-దేవరకొండ

స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ శనివారం 68 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.ఎస్‌బీఐ మేనేజర్ రవీంద్రనాథ్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ వ్యాపారస్తులకు మెరుగైన సేవలు అందించడం తమ కర్తవ్యం అన్నారు. వినియోగదారులకు సౌకర్యార్థమే బ్యాంకు ముందుంటుందని, అధునాతన సేవలలో ఎస్‌బీఐ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం రాజీవ్ ప్రేమకుమార్, నల్లగొండ ఈవో ఓబిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్వీటి ,సర్వీస్ మేనేజర్ పాండు నాయక్, ఫీల్డ్ ఆఫీసర్స్ ప్రశాంత్, చరణ్, క్యాష్ ఆఫీసర్ గోపాల్, శ్రీనివాస్, శీనయ్య మల్లేష్, చక్రపాణి, శ్రీకాంత్, కలమ్మ వినియోగదారు లు తదితరులు పాల్గొన్నారు.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ వి టి డాక్టర్స్ ని శాలువలతో సత్కరించి, మెమొంటోను అందజేశారు. డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే పునర్ జన్మనీ డాక్టర్స్ ఇస్తారని, భగవంతునికి మరో రూపం డాక్టర్స్ అని, అలాంటి డాక్టర్స్ ని ఈ విధంగా సత్కరించు కోవడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.రాములునాయక్, డాక్టర్ రవి, భాస్కర్‌రెడ్డి, కుమార్, రాక్‌స్టార్ రమేష్, చందునాయక్, నాగరాజు , సుజాత, ఎంపీటీసీ కొర్ర గౌతమి, వెంకటేష్, జయలక్ష్మి, కరాటే మాస్టర్స్ జపాన్ కరాటే నల్గొండ జిల్లా అసిస్టెంట్ కార్యదర్శి శ్రీను, వెంకట్, డాన్స్ మాస్టర్ జగన్, సతీష్, డాక్టర్స్, కళాకారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

- **సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్న నేటి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవన్ లో తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నల్గొండ పట్టణ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల పోరాటాల ఫలితంగా 44 కార్మిక చట్టాలను తెచ్చుకుంటే నేటి బిజెపి ప్రభుత్వం వాటిని నాలుగు కోడ్ లుగా విభజించి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ఉపాధి కోసం నలగొండ పట్టణానికి వలస వచ్చి అధ్యాయంలో నివాసం ఉంటూ జీవనం గడుపుతున్న కార్పెంటర్లకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కమ్మరి, వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ పట్టణ అధ్యక్షులు సలివోజు సైదాచారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో యూనియన్ కార్యదర్శి దాసోజు ప్రభు చారి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు చారి, జగదీష్, సురేష్, నరసింహ చారి, జనార్ధన చారి ,గడగోడు సైదాచారి, సైదులు, మదనాచారి, కొల్లాజు శ్రీను, రా%శీ%బ్రహ్మచారి, సొల్లేటి యాదగిరి, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ డాక్టర్లకు ఘనసన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

డాక్టర్ డేను పురస్కరించుకొని వనిత డైమండ్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ డాక్టర్లకు శాలువా కప్పి మెమొంటోలను అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరద్, మిర్యాలగూడ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ కేసా.రవి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మాధవకుమార్, డాక్టర్లు ముస్తాక్‌అహ్మద్, మరో 22 మంది డాక్టర్లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్, వనిత డైమండ్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఆశాలత,జనరల్ సెక్రెటరీ మాశెట్టి గీత డైమండ్, కోశాధికారి సామసంతోషి, జోన్ చైర్‌పర్సన్ ఏచూరి భాగ్యలక్ష్మి మురహరి, లయన్స్ క్లబ్ మిర్యాలగూడ ఉపాధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, బీఎం.నాయుడు, సామ శ్రీనివాస్, వాలంటీర్లు రఫీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా డాక్టర్స్ డే

- **స్కెతస్కోప్, మెమెంటోలు అందజేత**

నవతెలంగాణ-మిర్యాలగూడ

డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రంగూడెంలో గల లయన్స్ క్లబ్ రంగాచార్యులు రంగనాయకమ్మ 'ఐ హాస్పిటల్‌లో పట్టణంలోని ప్రముఖ వైద్యులకు శాలువా కప్పి పూలమాలతో స్కెతస్కోప్,మెమెంటోలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కన్నాటి రమేష్ మాట్లాడుతూ చాలా పవిత్రమైనదని, డాక్టర్ వృత్తిలో ఉన్నవారుగౌరవించబడుతారన్నారు. సన్మాన గ్రహీతలు డాక్టర్ జె.రాజు, డాక్టర్ ముష్వా రామారావు, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మాధవ కుమార్, డాక్టర్ గౌరు.నవీన్, డాక్టర్ ప్రసన్నకుమార్‌తో పాటు డాక్టర్లు శరణప్ప, కిషోర్, రవికుమార్‌లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్లు ఎం.రామానుజాచార్యులు, కే.ఎస్.ప్రసాద్‌తో పాటు ముక్కపాటి వెంకటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, రీజియన్ చైర్మెన్ మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్), జెడ్‌సీ.భాగ్యలక్ష్మి, మురహరి, వర్షిత హాస్పిటల్స్ చైర్మెన్ కూటాల రాంబాబు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, గోపాలకృష్ణ, బీఎం.నాయుడు, ప్రతాప్, కొనతం కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రెయిన్బోలో డాక్టర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్‌లో ఉన్న రెయిన్బో స్కూల్ పాఠశాలలో శనివారం విద్యార్థులు డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన కొంతమంది విద్యార్థిని, విద్యార్థులు డాక్టర్ల యూనిఫామ్ ధరించి రోగులను ఎలా పరిశీలించాలి.. తదితర వ్యాధులపైన అవగాహన కలిగి ఉండే విధంగా సమాజంలో డాక్టర్ యొక్క ప్రాముఖ్యత వారి పాత్ర గురించి తోటి విద్యార్థులతో కలిసి వివిధ పాత్రను పోషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఆనంద్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఫర్విన్ సుల్తానా, ఉపాధ్యాయులు బాలయ్య, ప్రత్యూష, శైలజ, సుష్మ,నాగమణి, నిఖిత,సువర్ణ, రాధిక, విజయలక్ష్మి ,అశ్విత, నిరీక్షణ,శోభారాణి, మాధవి,సరస్వతి,వర్ష పాల్గొన్నారు.



అర్హులైన వారికి ఇళ్ల స్థలాలివ్వాలి

- **రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం**

నవతెలంగాణ-మర్రిగూడ

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం డిమాండ్ చేశారు.శనివారం మర్రిగూడ మండలకేంద్రంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు.గృహలక్ష్మీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ గతంలో ప్రకటించిన రూ.3 లక్షలు కాకుండా రూ.5 లక్షలు మంజూరు చేయాలని,అదే పట్టణాలలో ఇల్లు నిర్మించుకునే పేదలకు పది లక్షల రూపాయల ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు.గతంలో గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.పలు గ్రామాలలో గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలంలో రైతు వేదిక భవనాలు,పల్లె ప్రకృతివనాలు నిర్మించారని ఇది ప్రభుత్వ సరైన వైఖరి కాదని అన్నారు.ప్రభుత్వం కాలయాపన చేయకుండా రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పులయాదయ్య, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూతల వెంకటయ్య, రైతుసంఘం మండల అధ్యక్షులు కొట్టం యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, సొప్పరి హనుమంతు, నందిపాటి సుగుణమ్మ, కాసుల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోరింటాకు దినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో శనివారం విన్నపం.. ఒక పోరాటం అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా గోరింటాకు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి, కౌన్సిలర్ అట్లూరి మంజుల మాట్లాడారు.ప్రతిఏడాది ఆషాడమాసంలో ఈ పండుగను నిర్వహించడం తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమన్నారు.ఈ కార్యక్రమంలో దొంతగాని విజయ, రమాదేవి, గిరిజ, సంధ్య శ్రీలక్ష్మీ, అచ్చమ్మ పాల్గొన్నారు.

3న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌రూరల్ : అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు. శనివారం పట్టణంలో నిర్వహించిన పార్టీ మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని పేద ప్రజలు ఇండ్ల స్థలాలు లేక,సొంతిండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బూరుగడ్డ గ్రామంలో పూర్తయిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పేదలకు పంచి ఇవ్వాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం కింద రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు.మండల వ్యాప్తంగా స్థానిక సమస్యలపై ఈనెల 3న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదూరి నర్సింహాచారి, పిన్నపురెడ్డి, వెంకటరెడ్డి, మీగడ రాములు, చింతకుట వీరయ్య, చందాల భిక్షం, సిద్దిల వెంకటయ్య, పాల్గొన్నారు.

మహ్మద్‌అలీ మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

గ్రామాల్లో ప్రతి కార్యకర్తను ఆదుకున్న ప్రజాబలం ఉన్న నాయకుడు మహ్మద్ అలీ అని,ఆయన మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని దాచారం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన మాజీ సర్పంచ్ మహమ్మద్ అలీతో సంతాప కార్యక్రమంలోఆయన పాల్గొని మాట్లాడారు.అధికార పార్టీ అన్ని ప్రలోభాలకు గురిచేసి ఒత్తిడి చేసినప్పటికీ లొంగని ధీరశాలి మహ్మద్‌అలీ అన్నారు.పార్టీ కార్యక్రమాలు,ప్రజా సమస్యలపై పోరాడాలన్న మక్కువ గలిగిన వ్యక్తి అన్నారు.అనంతరం మహ్మద్‌అలీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, కొప్పుల వేణారెడ్డి,మండల అధ్యక్షుడు కందాల వెంకటరెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, అంజద్ అలీ, సర్పంచులు ఎల్లాచారి, లింగానాయక్, ఉపేందర్‌రెడ్డి, వీరన్ననాయక్, గుడిపూడి శ్రీనివాస్,గంగరబోయినశంకర్, మూల ఎల్లయ్య, శిగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

7న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోతె

జిల్లాలో కార్మిక శాఖ అధికారుల నిర్లక్ష్యంతో భవన,ఇతర నిర్మాణరంగకార్మికులకు అన్యాయం జరుగుతుందని,వెల్ఫేర్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న వేల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని దీనికి నిరసనగా జులై7 న కలెక్టరేట్ ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు,మండల ప్రధానకార్యదర్శి కంకణాల అంజి,మండల గౌరవ అధ్యక్షులు గార్ల రంగయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఎస్ డి జానీ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల



మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన బొల్లం పరుశరాములు ఇటీవల అకాల మరణం చెందారు. శనివారం మృతుని స్నేహితులు రూ.21 వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా,వీరబోయిన వెంకన్న, పలువురు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

జిల్లాకు మెడికల్ కాలేజీని తీసుకొచ్చిన ఘనత మంత్రి జగదీశ్‌రెడ్డిదే

- డాక్టర్ ఆదుర్తి రమేశ్‌చంద్ర

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకు వైద్య కళాశాలను తీసకొచ్చిన ఘనత మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి దక్కుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆదుర్తి రమేశ్‌చంద్ర అన్నారు.నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సూర్యాపేటలో పదుల సంఖ్యలో వైద్యులు వుండేవారని, కాని మెడికల్ కాలేజీ వచ్చిన తరువాత దాదాపుగా 700 మంది వైద్యులు సూర్యాపేటలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. మెడికల్ కాలేజ్ ఏర్పాటు ద్వారా వైద్య సేవలతో పాటు రోగ నిర్ధారణ, వ్యాధుల సంక్రమణకు గల కారణాలు కూడ తెలుసుకునే విధంగా పరిశోధన జరుగుతుందని తెలిపారు. కాబోయే డాక్టర్లకు శిక్షణ ఇచ్చే ప్రొఫెసర్ల నియామకంతో వైద్యరంగంలో సూర్యాపేట మరింత ఉన్నత స్థాయికి ఎదిగిందన్నారు. పేదలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి డాక్టర్ ఆనంద్ దాంగ్రె, కంటివైద్యులు డాక్టర్ రమేశ్, దంతవైద్యులు డాక్టర్ బడుగుల యశ్వంత్, ప్రోగ్రామ్ నిర్వాహకులు రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సేవలను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అందిస్తున్న సేలను రైతులు ఉపయోగించుకోవాలని దొండపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కలగొట్ల కోటిరెడ్డి కోరారు.శనివారం అంతర్జాతీయ సహకారదినోత్సవం సందర్భంగా శనివారం సంఘం ఆవరణలో సహకార జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.సహకార సంఘం ద్వారా రైతులకు ప్రస్తుతం స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు తక్కువ వడ్డీకే అందిస్తున్నామని తెలిపారు.ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావాల్సిన ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మల్లెల వెంకటరెడ్డి, పోలకట్ల వెంకటేశ్వర్లు, కొర్రా హాట్యా రైతులు, బాబు, అంకిరెడ్డి, కార్యదర్శి పసుపులేటి రమేష్, దుగ్గి విజయ్, అమరారపు అశోక్ పాల్గొన్నారు.

డాక్టర్ రవీందర్‌కు సన్మానం

నవతెలంగాణ-మునగాల



వరల్డ్ డాక్టర్ డే సందర్భంగా శనివారం వాసవి క్లబ్ గ్రేటర్, వనిత క్లబ్ మునగాల వారి ఆధ్వర్యంలో మునగాల పీహెచ్‌సీ వైద్యాధికారి రవీందర్‌ను శాలువాలతో సత్కరించారు. అనంత రం బస్టాండ్ సెం టర్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం కోసం సిమెంట్ బల్లాను ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి గురు మూర్తి,ఆర్యవైశ్య సంఘం పెద్దలు అర్వపల్లి శంకర్, వనిత క్లబ్ అధ్యక్షురాలు అర్వపల్లి పద్మ, వాసవి క్లబ్ కార్యదర్శి చక్కా కిషోర్, కోశాధికారి అర్వపల్లి రామారావు, కల్యాణి పాల్గొన్నారు.



రక్తదానం చేయండి..పునర్జన్మను ప్రసాదించండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రక్త దానం ఎంతో మహోత్తరమైన కార్యక్రమమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించేదని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు.శనివారం నేషనల్ డాక్టర్ డే సందర్భంగా లయన్స్ క్లబ్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు.రక్తదానం చేసి అందరిలో ఉత్సాహం నింపారు.తలసేమియా వ్యాధిగ్రస్తులకు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నిసార్లు రక్తదానం చేసినా ప్రాణహాని ఉండదన్నారు.మనం తీసుకునే ఆహారం ద్వారా రక్తం ఉత్పత్తి అవుతుందని, ప్రతి ఆరునెలలకోసారి రక్తదానం చేయొచ్చున్నారు.రక్తదానం చేసిన వారిలో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రమేషచంద్ర, డాక్టర్ రాజమోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి కల్యాణ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, సంక్షేమపథకాలు అమలు చేయాలి

- రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ప్రజాసంఘాల పోరాటవేదిక జిల్లా కన్వీనర్ మల్లు నాగారున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు,సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3 న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజాసంఘాలపోరాట వేదిక జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డిభవన్‌లో నిర్వహించిన ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో లక్షలాదిమంది పేదలు 9 ఏండ్లకాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇండ్లు కట్టిస్తదని ఎదురుచూస్తున్నా నేటికీ పేదలకు ఇండ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు.లక్షల్లో పేదలు ఇండ్లు కావాలని అడుగుతుంటే ప్రభుత్వం వందల్లో ఇళ్లు నిర్మిస్తుందన్నారు.గృహాలక్ష్మీ పథకం కింద ప్రతినియోజకవర్గానికి 3 వేల ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని,ఇది ఏ మూలకు సరిపోవన్నారు. ప్రతి నియోజకవర్గానికి 10,000 ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గృహాలక్ష్మీ పథకం కింద ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలిస్తే సరిపోవన్నారు.పెరిగిన లేబర్ ఖర్చులు, స్టీల్,గృహ నిర్మాణ వస్తువుల ధరలు, సిమెంట్, ఇటుక,ఇసుక ధరలు బాగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.పేదల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని అనేక గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేశారని నిర్మాణం చేపట్టి ఏండ్లు గడుస్తున్నా లబ్దిదారులను ఎంపిక చేసి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనేక గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నత్తనడకన నడుస్తున్నాయని, వాటి పనులు వెంటనే వేగవంతం చేసి పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. బీసీలందరికీ రూ.లక్ష రుణం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి విడత వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఇస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి వృత్తిదారుడికి లక్ష రూపాయల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులందరికీ దళితబంధు పథకాన్ని అన్ని గ్రామాలలో అమలు చేయాలని కోరారు.ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్న వృద్ధుల, వితంతువుల, వికలాంగుల, ఒంటరి మహిళలకు కొత్త పింఛన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జీఓ 58, 59 ప్రకారం పేదలందరికీ 120 గజాల జాగా ఇవ్వాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఎల్గూరి గోవింద్,తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత,జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి మేకనబోయిన సైదమ్మ,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు చిన్నపంగ నర్సయ్య పాల్గొన్నారు.

తాగునీటిని సత్వరమే అందించాలి

- నీటి పైపు లీకేజీ పనులు పూర్తి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే స్వచ్ఛమైన తాగునీటిలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.అవంతీపురం నుండి సూర్యాపేట మున్సిపాలిటికి వచ్చే నీటి సరఫరాలో పైపులీకేజీ మరమ్మతులపై సత్వర చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్‌తో కలిసి మిషన్‌భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులతో మున్సిపాలిటికి అందే భగీరథ నీటిలభ్యతపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు మున్సిపాలిటీకి 2 కోట్ల లీటర్ల తాగునీరందిస్తున్నామని తెలిపారు. అలాగే మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు రోజుకు 23 లక్షల లీటర్ల తాగునీరు అందిస్తు న్నామని స్పష్టం చేశారు.మిషన్ భగీరథ ద్వారా మున్సిపాలిటీకి అందే నీటి సరఫరా తెలుసుకొనేందుకు బల్క్‌ఫ్లో మీటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవంతి పురం నుండి సూర్యాపేట మున్సి పాలిటికి వచ్చే నీటి పైపులైన్ ఆళ్లగడప, సింగిరెడ్డిపాలెం మెయిన్ పైపులైను లీకేజీతో చేపట్టనున్న పనులపై సమీక్షించారు.పైపు మరమ్మతులతో జూన్ 27 తేదీ నుండి 29 వరకు నీటిని సరఫరా చేయలేక పోయామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.సంప్ శుభ్రతతో పాటు మోటర్ల సర్వీసింగ్ అలాగే పైప్ లీకేజీ పనులను సకాలంలో పూర్తి చేసి సత్వరమే నీటి సరఫరాను చేపడ్తామని వివరించారు. జిల్లాలో ఎక్కడ నీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నం కాకుండా భగీరథ ఇంజనీరింగ్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అధి కారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్సీ మిషన్ భగీరథ కె.సురేష్, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, ఏఈలు, పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైనది

- డాక్టర్ శ్రీపతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



వైద్య వృత్తి పవిత్రమైనదని డాక్టర్ శ్రీపతిరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని తిరుమల హాస్పిటల్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్యులు 40 సంవత్సరాలుగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్యంతో పాటు అతి తక్కువ ధరలకు వైద్యం అందిస్తూ ఎన్నో సేవలు చేస్తున్నారన్నారు.నియోజకవర్గం చుట్టూ ఉన్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం అందించడంతో పాటుగా అనేక వైద్య శిబిరాలు, ఉచిత మందుల పంపిణీ వైద్యంలో భరోసా ఇస్తూ వారికి వచ్చే ఆరోగ్య సమస్యలు పెద్దపెద్ద ప్రమాదాల పట్ల వారికి అవగాహన కల్పిస్తూ వైద్య సహకారం అందించి ప్రాణాలు నిలబెట్టి ప్రయత్నం చేస్తున్న గొప్ప మనస్సు గల డాక్టర్లకు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆత్మీయ సన్మానం చేయడం ఎంత సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా స్టాఫ్ డాక్టర్లను శాలువా,బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, డాక్టర్ ప్రమీల, డాక్టర్ అన్సారిఅబ్దుల్లా, డాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ సిద్దార్థ ,డాక్టర్ సందీప్, లక్ష్మి, తిరుమల స్టాఫ్ కస్తూరి, రఘురాం ,భాష ,వీర కుమారి, కొండలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్ చేశారు.జూన్ మొదటి వారంలో త్రివేండ్రంలో జరిగిన జాతీయ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, జిల్లా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ప్రధాన కార్యదర్శి తోగిటి మురళి ల ఆధ్వర్యంలో శనివారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ న్యాయవాదులకు పెన్షన్‌తో పాటు, గృహవసతి కల్పించాలని డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ అందించాలన్నారు. భారత రాజ్యాంగంలోని మౌలికలక్ష్యాలు కాపాడుకొనుటకు న్యాయవాదులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.ముఖ్యంగా న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక కృషి చేయాలన్నారు.అన్ని వర్గాల్లో ప్రజలకు సంక్షేమపథకాలు అమలు చేసినట్టుగానే న్యాయవాదులు కూడా అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు.కోర్టుల అభివృద్ధికి నిధులతో పాటు కక్షిదార్లకు వసతులు సమకూర్చాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్,సీనియర్ న్యాయవాదులు తలమళ్ళ హస్సేన్, మారపాక వెంకన్న, రేగటి లింగయ్య,గూడూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సమాజంలో అన్ని వృత్తుల కన్నా వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని లయన్ సర్వీస్ సెంటర్‌లో డాక్టర్స్ డేను పురస్కరించుకొని పట్టణంలోని పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని, మెడికల్ కాలేజీ ఏర్పాటుతో పేదప్రజలకు అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఆధునిక కాలంలో మారుతున్న జీవన ప్రమాణాలతో మానవులు అనేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.సరైన ఆరోగ్య క్రమశిక్షణ ప్రతి మనిషికి అవసరమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రామ్మూర్తియాదవ్, డాక్టర్‌చంద్రశేఖర్, డాక్టర్ రమేశ్‌చంద్ర, డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్, డాక్టర్ బడుగులయశ్వంత్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట కార్యదర్శి రంగు దిలీప్ కుమార్, కోశాధికారి బెజగం ఫణికుమార్, ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి కల్యాణ్‌కుమార్, భోనగిరి విజయ్‌కుమార్, నూకల వెంకటరెడ్డి, కుమ్మరికుంట్ల లింగయ్య, వాంకుడోతువెంకన్న, ఈగదయాకర్, తోట శ్యామ్‌ప్రసాద్, యాదకిరణ్, యామా రామ్మూర్తి, మీలా వంశీ, మనసాని నాగేశ్వరరావు, పాశం అనంతరాములు, కట్ల యల్లారెడ్డి, మలిగిరెడ్డి కృష్ణారెడ్డి, వుప్పల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రయ్యగౌడ్‌కు బెస్ట్ ఎక్సలెన్స్ అవార్డు

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జనగాం నందన గార్డెన్స్‌లో జరిగిన లయన్ స్టిక్ ఇయర్ 2022-2023 ప్రశంస అవార్డులలో భాగంగా తిరుమలగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య జిల్లా 320ఎఫ్ బెస్ట్ ఎక్సలెన్సీ ప్రెసిడెంట్ అవార్డును అందుకున్నారు. అలాగే కమిటెడ్ సెక్రెటరీ అవార్డు, కమిటెడ్ ట్రెజరీ,బెస్ట్ ఎన్విరాన్‌మెంటల్ సర్వీసెస్, బెస్ట్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్, బెస్ట్ మెంబర్షిప్ గ్రోథింగ్ అవార్డు,బెస్ట్ బ్యానర్ అవార్డ్స్ మల్టిపుల్ లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కన్నా పరుశరాములు, ప్రజెంట్ గవర్నర్ ఎన్‌వీ.రావు, వీడీజిటు చంద్రశేఖర్ ఆర్య, చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ ,లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి ,సోమేష్, వద్మారెడ్డి , డాక్టర్ రమేష్, గణేష్, లక్ష్మణ్, అర్సి వెంకన్న , వెంకటేశ్వర్లు ,లయన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకుల్లో రెండంచెల విధానాన్ని ప్రవేశ పెట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట

సహకార బ్యాంకుల్లో రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర నాయకులు షేక్ అలీముద్దిన్ డిమాండ్ చేశారు.ఆల్ ఇండియా బ్యాంక్ ఎంపాయిస్ అసోషియేషన్, ఆలిండియా కో- ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు మేరకు శనివారం స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యలయం వద్ద నిర్వహించిన అఖిల భారత డిమాండ్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వాలు సహకార బ్యాంకులకు మూలధనాన్ని సమకూర్చాలని కోరారు.సహకార బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,బ్యాడ్జీలు ధరించి అఖిల భారత డిమాండ్స్ డే జరుపుతున్నామని పేర్కొన్నారు.సహకార వ్యవస్థలో రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా డీసీసీబీ లను టెస్కాబ్ రాష్ట్ర బ్యాంకులో విలీనం చేస్తే రైతులకు తక్కువ వడ్డీకి రుణాలిచ్చే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉదయ్, జయయ్య,ఉద్యోగులు అర్, మాదవి, రజిత, మౌనిక,శ్రీను, రైతులు పాల్గొన్నారు.



ఐసెట్ రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకర్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త నూకల మల్లికార్జున్ నిర్మల దంపతుల కుమారుడు నూకల శరణ్‌కు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐసెట్‌లో మొదటి ర్యాంకు సాధించారు.చరణ్‌ను అభినందిస్తూ స్థానిక షిరిడి సాయిబాబా మందిరం కమిటీ వారు శుక్రవారం సన్మానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా మందిరం కమిటీ అధ్యక్షుడు శ్రీపురంవల్ల అంజయ్య, నాల్గో వార్డు సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు,నూకల మల్లికార్జున్, నిర్మల,నిషిత, తేజశ్రీ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-మద్దిరాల

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో జులై మూడున జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల పోరాటక వేదిక ఆధ్వర్యంలో ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం మండలంలోని పోలుమళ్ల,గోరంట్ల,జి.కొత్తపల్లి గ్రామాల్లో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన భూములను ప్రభుత్వం లాక్కోవడం దుర్మార్గమన్నారు.పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం లేదన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తామని చెప్పి బేస్‌మెంట్, స్లాబ్‌లెవల్ వరకు నిర్మాణం చేసి ఆపివేశారని తెలిపారు.కొన్ని గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి పేదలకు పంపిణీ చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు.ఈ నెల మూడో తేదీన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సర్వేలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వులుసు సత్యం జిల్లా నాయకులు కల్లేపల్లి భాస్కర్,మల్లారెడ్డి, నారాయణ,సైదులు,ఉపేందర్, దేవయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ పనుల్లో వేగం పెంచాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నూతన సమీకృత కలెక్టరేట్ పనులలో మరింత వేగం పెంచాలని కలెక్టర్ యస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.శనివారం పట్టణంలోని కుడకుడలో నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పాటిల్ హేమంతకేశవ్‌తో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు.సుందరీకరణలో భాగంగా గ్రీనరి ఎక్కువగా ఉండాలని బయోభూమి కాంట్రాక్టర్ ఫణినింద్రను ఆదేశించారు.కలెక్టరేట్‌లోని అన్ని గదులను పరిశీలించి పవర్ సప్లై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్ రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.వాటర్ ఫౌంటేషన్ పనులు,ఫర్నీచర్ గురించి వాకబుచేశారు.సిబ్బంది నివాస గృహాల పనులలో వేగం పెంచాలని,వర్కర్లను పెంచి అన్ని పనులను త్వరలో పూర్తి అయ్యేలా చూడాలన్నారు.త్వరలో సీఎం చేతులమీదుగా ప్రారంభించుకునేలా సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని, ఎక్కడా పనులలో లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ నర్సింహనాయక్, ఈఈ యాకుబ్, కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలీల ఐక్యమత్యంతోనే సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

పద్మశాలీల రాజకీయ మనుగడ కోసం ఐక్యమత్యంతోనే చేనేత సమస్యలపై పోరాటం చేస్తే పరిష్కారమవుతాయని పద్మశాలి జిల్లా కార్యదర్శి అంకం పాండు అన్నారు .శనివారం నవ తెలంగాణ విలేకరితో మాట్లాడుతూ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సమస్యలు తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నప్పటికీ జిల్లాలో పద్మశాలీల వర్గ పోరుకు కొంతమంది ప్రయత్నిస్తున్న సందర్భంలో వారందరికీ చేతులు జోడించి విన్నవిస్తున్నామన్నారు. అందరం ఏకమై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు చేనేత కార్మికుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పద్మశాలీలు ఐక్యంగా ఉండాలన్నారు. మార్కెట్ సౌకర్యం గనుక ప్రభుత్వాలు కల్పించినట్లైతే చేనేత పరిశ్రమ , పవర్లూమ్ పరిశ్రమ అభివృద్ధి చెందుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఏకమై పద్మశాలీల పోరాటాలని చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ- బీబీనగర్

మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ 11కేవీ ఫీడర్ లో మరమ్మతులు తో పాటు, లైన్ లో ట్రీ కటింగ్ చేస్తున్నందున బీబీనగర్ పట్టణంలో ఆదివారం ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని శాఖ మండల ఏఈ కే.మనోహర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు

నవతెలంగాణ -రామన్నపేట



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చొరవ చూపి ప్రత్యేక దృష్టి సాధించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కార్యాలయంలో నాయకులు రాసాల రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాశాలను అంటే అద్దాల మేడలను నిర్మించే భవన నిర్మాణ కార్మికులకు ఇప్పటివరకు ఉండటానికి ఇండ్లు లేని పరిస్థితి నేలకొన్నదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన గృహ లక్ష్మీ పథకంలో భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యత కల్పించి, ఇంటి స్థలాలు, ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల బీమాపాలసీలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తరిగొప్పుల వెంకటరెడ్డి, గొరిగే ఆది మల్లయ్య, గొరిగే మల్లేష్, నూకల సైదులు, తన్నీరు కృష్ణారావు, బకీరు చెన్నయ్య అంకమ్మరావు, కొల్లారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

నవతెలంగాణ -రామన్నపేట



ఈనెల 10న వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సంరక్షణ కోసం ఢిల్లీలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఎన్ పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రామన్నపేట మండలం నిర్నేముల గ్రామంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు నామినేటెడ్ పదవుల్లలో రిజర్వేషన్ అమలు చేయాలని,వికలాంగులకు సామాజిక భద్రత పెన్షన్ పెంపు 10 వేల రూపాయలకు పెంచాలని, ప్రతి కుటుంబానికి అంత్యోదయ రేషన్ కార్డులు 35 కిలోల బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండలం ఉపాధ్యక్షులు నోముల రవివర్మ,నీర్నాముల గ్రామ నాయకులు నోముల నరసింహ, నోముల సైదులు, వంగాల పార్వతమ్మ, నోముల యాదయ్య, నోముల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సాదుల శ్రీకాంత్ ,బేజాడికుమార్

నవతెలంగాణ - భువనగిరి



జిల్లాకేంద్రంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం 8 వ జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సాదుల శ్రీకాంత్, బేజాడి కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గుండు నరేందర్ బాబు,సహాయ కార్యదర్శిగా చిరబోయిన బాలకృష్ణ, కోశాధికారిగా శికీలం వెంకటేష్ , 11 మందితో జిల్లా కమిటీని ఎన్నుకని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో భవిష్యత్తు కార్యక్రమాలను తీర్మానాలను ఆమోదించారు. . ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జూలై 4,5 తేదీల్లో ఇల్లందులో జరిగే రాష్ట్ర 8వ మహాసభలను యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రయివేటు పాఠశాలల్లో నోడల్‌అధికారి తనిఖీ



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరులోని జేఎంజే, ఎవరెస్ట్ పాఠశాలలను శనివారం మండల నోడల్ అధికారి రవీందర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుర్తింపు, ఫైర్ సేఫ్టీ, స్టోర్ నిర్వహణ, ఫీజ్ స్ట్రక్చర్ టీచర్ డీటెయిల్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సీఆర్‌పీ తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు.

సహకార దినోత్సవం



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. రైతులకు అనేక రకాలుగా సేవలను అందించడంలో సహకార సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. రైతులకు విత్తనాల పంపిని మొదలుకొని పంట కొనుగోలు చేసే వరకు సహకార సంఘాలు చాలా అద్భుతంగా పనిచేస్తున్నాయన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ల రూపంలో రైతులకు 300 రకాలుగా సేవలు అందించడానికి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బొడ్డుపల్లి గాలయ్య,ఉప్పల కృష్ణ రైతులు మందుగుల బాలకృష్ణ,రాచకొండ రమేష్, సిలివేరు వీరేశం,సిబ్బంది చిలువేరు శంకర్, వెంకటేష్,యాదయ్య,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ డివిజన్ అధ్యక్షులుగా వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-చౌటుప్పల్

మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామానికి చెందిన లగ్గోని వెంకటేష్ గౌడ్‌ను రెండవసారి ఐఎన్‌టీయూసీ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షునిగా నియామకం చేస్తూ శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శిగా గడాల శ్రీనును నియామకం చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ, సంక్షేమం కోసం పాటుపడతానన్నారు.

ఖాదర్ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవ తెలంగాణ -ఆలేరు టౌన్



తెలంగాణ ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి. ఖాదర్ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణకేంద్రంలో ఖాదర్ భౌతికకాయాన్ని ఆమె సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి భారత్ రాష్ట్ర సమితి వరకు ఆయన చేసిన కృషి గురించి వివరించారు. పరామర్శించిన వారిలో పురపాలక సంఘంచైర్మెన్ వస్పరి శంకరయ్య ,వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ , మార్కెట్ డైరెక్టర్లు ఇలేందుల మల్లేశం,కుండే సంపత్, పత్తి వెంకటేష్, వార్డు కౌన్సిలర్ బేతి రాములు, నాయకులు చింత కింది మురళి , కర్రే వెంకటయ్య, చామకర అమరేందర్ రెడ్డి,కసగల అనసూయ ఉన్నారు.

బీసీ బాలుర గురుకుల పాఠశాల పనుల పరిశీలన

నవతెలంగాణ -ఆలేరురూరల్

బొమ్మలరామారం మండలం కేంద్రంలో దగ్గరలో చీకటి మామిడి గ్రామంలో ఉన్నటువంటి బీసీ బాలుర గురుకుల పాఠశాల ఆలేరు మండలం కేంద్రంలోని గుండ్ల గూడెం వద్ద అద్దె భవనంలో మార్చుతున్న సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే జెడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నాగేష్ పాఠశాలలో జరుగుతున్న పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ఇన్‌చార్జి స్వప్న ను జరుగుతున్న పనుల విషయాలను అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ గౌస్, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు





నవతెలంగాణ-చౌటుప్పల్

అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యం అంటే ఒక వృత్తిలా కాకుండా మనుషులను బతికించే మహా శక్తిగా ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, డాక్టర్ అలివేలు, డాక్టర్ శ్వేతప్రియాంక, డాక్టర్ అవ్వారు శ్రీనివాస్‌ప్రసాద్, డాక్టర్ యశోద, డాక్టర్ పాండురంగం, డాక్టర్ వీరన్న, డాక్టర్ రాజగోపాల్‌రెడ్డి, డాక్టర్ కాటంరాజు, డాక్టర్ జయంత్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో: లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ భవనంలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవ్వారు శ్రీనివాస్‌ప్రసాద్, డాక్టర్ ఫణీందర్‌రాజ్, డాక్టర్ శ్వేత ప్రియాంక, డాక్టర్ దేప అనిల్‌కుమార్, డాక్టర్ దివ్యలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, తిరందాసు జగన్నాథ్, గోశిక కరుణాకర్, ఉప్పు అంజనేయులు, ఎమ్.డి.అత్తార్‌పాషా, సిలివేరు మంగయ్య, పోలోజు శ్రీనివాస్‌చారి, సూరోజు సత్యనారాయణ పాల్గొన్నారు.

భువనగిరి : జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్‌ను రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ఆధ్వర్యంలో శనివారం భువనగిరిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు.ప్రజల ఆరోగ్యము సరిగ్గా లేనప్పుడు చికిత్స చేసి వారికి పునర్జన్మ ఇచ్చే వారు డాక్టర్లు మాత్రమే నని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య పాల్గొన్నారు.

యువ డాక్టర్లకు ఘన సన్మానం

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఏరియాసుపత్రిలో సేవలందిస్తున్న యువ డాక్టర్లు కరణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, మధు కుమార్, సైదులు, శివ, రాహుల్, స్వప్న లను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వాడి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి టీపీసీసీ



ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సాల్వేర్ ఉపేందర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, అమానాత్, గ్యాస్, చిన్న దర్గాయి దేవేందర్, నాకోటి రాము, కాలియా నాగరాజు, కొండమడుగు రాము, పాలడుగు శేఖర్, శ్రీకాంత్, నరసింహ పాల్గొన్నారు.

పట్టణంలోని అజయ్ నర్సింగ్ హోం నిర్వాహకులు డాక్టర్ అజయ్ కుమార్‌ను రజక సంఘం రాష్ట్ర నాయకులు చల్ల గురుకుల రఘుబాబు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని శాలువా పుష్పమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అజయ్ కుమార్ ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ స్థానిక పరిసర ప్రాంతాల ప్రజల మన్నలను పొందారని తెలిపారు.

భువనగిరిరూరల్ : డాక్టర్స్ డే సందర్భంగా బహుజన్ సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ విజయ భార్గవ్ కి, డాక్టర్ సంధ్యారాణి కి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా ఇంచార్జ్ బండారు రవివర్ధన్ మాట్లాడుతూ డాక్టర్లు సమాజానికి తల్లిదండ్రులతో సమానమని ,దేశంలో కరోనా సమయంలో తన ప్రాణాలకు తెగించి ప్రజలకు చికిత్సను అందించిన గొప్ప త్యాగదనులని డాక్టర్లను కొనియాడారు, ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉప్పల జాంగిర్, సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య , వడ్డేపల్లి దాసు , భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు బాసాని మహేందర్, అసెంబ్లీ కోశాధికారి బండారు జహంగీర్ పాల్గొన్నారు.

డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ విజయ భార్గవ్‌ని పూలమాలలతో శాలువాలతో సత్కరించి, కేక్ ను కట్ చేయించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ



మాట్లాడుతూ కనిపించని దైవం కంటే ప్రజల యొక్క ప్రాణాలను కాపాడుతున్న వైద్యులే కనిపించే దేవుళ్ళుగా భావించాలన్నారు. డాక్టర్ విజయ భార్గవ్ అతి తక్కువ ఫీజు తో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్, గ్యాస్ చిన్న దండు యాదగిరి, కాల్య నాగరాజ్, నాకోటి రాము, ఆడెపు యాదగిరి, దండు సాయి, దర్గా గణేష్, శేఖర్ పాల్గొన్నారు.

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో





మా గ్రామ ఏడవ వార్డ్ మెంబర్ గ్రామర్ ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్ ని డాక్టర్స్ డే పురస్కరించుకొని గ్రామ ప్రజల సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, మాజీ సర్పంచ్ రాయపురం అశోక్, వార్డు మెంబర్లు వెలిశాల కృష్ణ, గోగు శ్రీనివాస్, ముచ్చపతి జంగమ్మ బాలయ్య, నాగుల లక్ష్మి, పిట్టల వెంకటేష్, బొల్లపల్లి భారతమ్మపరమేష్ , ఐ ఎన్ టి యు సి భువనగిరి మండల అధ్యక్షులు బొల్లపల్లి అశోక్, గ్రామస్తులు బొల్లపల్లి మాణిక్యం, శ్రీరామ్ అంజయ్య, కొంచెం పోచయ్య, శ్రీరామ్ శ్రీశైలం, కదురు మల్లేశం, కారోబర్ స్వామి లు పాల్గొన్నారు.

తుర్కపల్లి : డాక్టర్స్ డే సందర్భంగా శనివారం తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్యను, గ్రామీణ వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవిని రాజపేట మండలం జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఉప్పల రమేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు గ్రామీణ ప్రాంతాల్లో ఉండి పేద ప్రజలకు సేవలు అందించడం అర్హనీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు బొడ్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

3న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-చౌటుప్పల్

ఇండ్లు లేని పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీచేయాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 3న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహా పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం మండలకమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు గంగదేవి సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి నర్సింహా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో వేలాది మంది పేద ప్రజలు సొంత ఇళ్లు, ఇంటి స్థలం లేక ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక స్థోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 9 సంవత్సరాల నుండి కేసీఆర్ ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీచేస్తుందని ఎదురుచూశారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. నిరుపేదల కోసం గృహలక్ష్మీ పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల ప్రధానకార్యదర్శి బొజ్జ బాలయ్య, నాయకులు బోయ యాదయ్య, మామిడి స్వరూప, మానె సాలయ్య, రాపోతు పద్మ, పొట్ట వెంకటయ్య, సంగం సత్తమ్మ, యాట బాలరాజు, ముత్యాలు, కొండ రమేశ్, నత్తి నరేశ్, జంగం అంజయ్య, యాదమ్మ పాల్గొన్నారు.

మోత్కూర్ : అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇవ్వాలని కోరుతూ, ప్రజా సంఘాల పోరాట వేదిక అధ్వర్యంలో ఈ నెల 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహా ధర్నాలో అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొనాలని చేనేత కార్మిక సంఘం



జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపు నిచ్చారు. మోత్కూరు మండలం పాలడుగు లో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ....మోడీ సర్కార్ తొమ్మిదేండ్ల పాలనలో, చేనేత కార్మికులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.గతంలో ఉన్న చేనేత సంక్షేమ బోర్డును రద్దు చేయడమే కాక, హౌజ్ కం వర్క్ షేడ్ లాంటి అనేక సంక్షేమ పథకాలను కూడ రద్దు చేసిందని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం కింద, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. లక్షలాది మంది చేనేత కార్మికులు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుపేద కార్మికులందరికీ హౌజ్ కం వర్క్ షేడ్ నిర్మాణానికి పదిహేను లక్షల రూపాయలు ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకింది సోమరాజు, చేనేత నాయకులు జెల్ల నాందేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, చిందం కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర లో నిలిచిన గుండె వైద్య నిపుణులు డా. అమరేశ్వర్ రావు దంపతుల వైద్య సేవలు

- సన్మానించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ -ఆలేరు టౌన్

నిమ్స్ ఆసుపత్రి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అమరేశ్వర్ రావు, క్యాన్సర్ శాస్త్ర చికిత్స నిపుణురాలు డాక్టర్ గీత నాగశ్రీ సేవలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కొనియాడారు. శనివారం ప్రపంచ డాక్టర్ డే సందర్భంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రి లో వారిని కలిసి శాలువతో ఘనంగా సన్మానించి యదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారికి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన 16 ఏళ్ల చిన్నారి చింతకింది సింధూ గుండె కు రంధ్రం పడి తీవ్ర అస్వస్థతకు గురై పరిస్థితి విషమంగా మారిందన్నారు. చాలా మంది వైద్యుల వద్దకు తీసుకెళ్లినా ఫలితం



లేకపోయిందన్నారు. వెంటనే డాక్టర్. అమరేశ్వర్ సంప్రదించగా స్పందించి ఎంతో కష్టతరమైన గుండె శస్త్ర చికిత్స ను నిర్వహించి చిన్నారికి మరో జన్మను అందించారని తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఆయన సతీమణి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణురాలు గీత నాగశ్రీ ఆలేరు లో ఉచితం గా మెడికల్ కాంప్ ను నిర్వహించి 200 మంది మహిళలకు సేవలను అందించారని గుర్తు చేశారు.

స్కూల్ స్వీపర్స్‌కు కనీస వేతనం రూ.27 వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం
- జెడ్పీ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ - భువనగిరి



ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్ కి కనీస వేతనం రూ. 27 వేల ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన మాట్లాడుతూ గత 35 నుంచి 40 ఏండ్లుగా ప్రభుత్వ మండల పరిషత్ ,జిల్లా పరిషత్ పాఠశాలలో స్వీపర్స్ గా పని చేస్తున్న వారికి కేవలం రూ. 1623 నుండి రూ. నాలుగు వేలు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు, ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని కనీస వేతనం రూ. 27 వేలు ఇవ్వాలని లేని ఎడల సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం జెడ్పీ కార్యాలయంలో ముఖ్య కార్యనిర్వాహణాధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,స్కూల్ స్వెపర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ,,ఉపాధ్యక్షులు బైరు జంగయ్య,సహాయకార్యదర్శి ఐ వెంకటేష్, కోశాధికారి తుమూకుంట రమేష్, కార్యవర్గ సభ్యులు బాలమని,తడక బిక్షపతి,మల్లెల స్వామి, వి.బిక్ష పతి పాల్గొన్నారు.

జీపీ కార్మికులు ఎంపీడీఓకు సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 6 నుంచి గ్రామపంచాయతీ కార్మికులు,సిబ్బంది సమ్మెకు వెళ్తున్నట్టు సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి తెలిపారు. సమ్మెకు సహకరించాలని కోరుతూ శనివారం ఎంపీడీవో కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని,11పీఆర్సీలో నిర్ణయించిన కనీస వేతనం అందజేయాలని డిమాండ్‌చేశారు. ప్రమాదం జరిగిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందజేయాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్‌లే చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు అంజయ్య, జేఏసీ మండల కమిటీ నాయకులు ముత్యాల చంద్రకాంత్,బి.శంకర్ గౌడ్,ఎస్ఎన్ చారి, ఏ.రఘుపతి, బి.వెంకటేశం, జి.ఉషయ్య, సుధాకర్, బిక్షపతి, యాదయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల6 నుండి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు వెళుతున్నట్టుగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.. సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్





విధానాన్ని తీసుకువచ్చే కార్మికులతో తక్కువ వేతనం వారితో పెట్టి చాటింగ్ చేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందీశ్వర్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేముల బిక్షం సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు గ్రామపంచాయతీ కార్మికులు నరసింహ భీమయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున విద్యాసంస్థల్లో డాక్టర్స్ డే వేడుకలు

నవతెలంగాణ- చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మల్లికార్జున విద్యాసంస్థల్లో శనివారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మంచి కంటి డెంటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ రాజేశ్వరిలు విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం మల్లికార్జున విద్యాసంస్థల చైర్మెన్ మారేపల్లి మల్లారెడ్డి మాట్లాడారు. డాక్టర్లు సమాజంలో ఎంతో ముఖ్య భూమిక పోషిస్తున్నారని తెలిపారు. 35 ఏండ్లుగా మల్లికార్జున విద్యాసంస్థల విద్యార్థులు ఎంతోమంది డాక్టర్లుగా దేశ, విదేశాలలో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ . సుధీర్, దేవి రావ్, వెంకటాచారి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల కేంద్రంలోని ఓం శివ ఫంక్షన్ హాల్లో నేడు నిర్వహించనున్న ముదిరాజ్ మహాసభ నూతన మండల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల బాలరాం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి మండల ప్రజలు నాయకులు రావాలని కోరారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ఇండ్లు ఇండస్థలాలు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేపు కలెక్టరేట్ వద్ద తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీలా జిల్లా కన్వీనర్ దండెం పల్లి సరోజ లు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయాలని ఇంటింటికి కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం లబ్ధిదారులు ఎంపికలు రాజకీయాలు చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు పేదల ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని, ఇంటి జాగా లేని పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు వడ్డే దనమ్మ, దండెం పల్లి యాదయ్య,పొదిలి వెంకన్న, శేఖర్,సరిత,నాగమణి,కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కతెపల్లి

నేడు ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగ బోయే బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు ఎండి.యూసఫ్ జానీ చెప్పారు. శనివారం కేతేపల్లి లో విలేకరులతో మాట్లాడారు, ఈ సభకు ఏఐ సీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ హాజరవుతున్నారని, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావువులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అర్హులైన పేదలందరికీ, ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-చండూర్

అర్హులైన పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు మోగుధాల వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రీపోతుల ధనంజయ కోరారు. శనివారం తహసీల్దార్ ఆఫీస్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇండ్లు ఇంటి స్థలం లేని నిరుపేదలందరికీ గృహ లక్ష్మీ పథకం కింద 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ నెల3న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

అంతటి నర్సింహ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి నరసింహ పుట్టినరోజు సందర్భంగా అంతటి పారిజాత నరసింహ గౌడ్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేశారు. చౌటుప్పల్ లో అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేసి 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల నాయకులు అంశాల శ్రవణ్ కుమార్ గోలి నరేష్ నాయకులు ఉమ్మెత్తలా శివకుమార్ బైకాని స్వామి పాల్గొన్నారు.

రేపు గురుపౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

స్థానిక ఐశ్వర్య సాయి మందిరంలో ఈనెల 3న గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ కాసం లింగయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గురుపౌర్ణమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

టీడీపీ పూర్వ వైభవం కోసం పనిచేయండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం కోసం పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం నకిరేకల్ మున్సిపల్ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన అధ్యక్షులు పసుపు లేటి క్రిష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు వాలుగోండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడలు గాదగోని ఏడుకొండలు గౌడ్ , ప్రదానకార్యదర్శి యస్ కే,లతీఫ్ , కార్యదర్శిగా రావిరాల నర్శింహ్మా , కోశాధికారిగా కస్తూరి మోహన్‌ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంటు కమిటి అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజు ,రాష్ట్ర యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు , రాష్ట్ర బిసెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి దోమ్మాటి సైదులు , నాయకులు అంతటి రాములు గౌడ్, నకిరేకంటి సతీష్ కుమార్ , ఎర్ర అంజయ్య, చెందే సైదులు , మోలుగూరి సునీల్ , నిమ్మల సైదులు పాల్గొన్నారు.

స్వీపర్లకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.తమ వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్ వంటి సౌకర్యాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ప్రభుత్వ పాఠశాలలస్వీపర్లు నిరసన వ్యక్తం చేశారు.స్వీపర్ల నిరసనకు ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు కనీసవేతనం ఇవ్వాలని, రిటైర్ అయిన తర్వాత వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.స్వీపర్లు నిరుపేదలుగా జీవితం గడుపుతున్నారని, వారికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అతి తక్కువ వేతనంతో పనిచేస్తూ పాఠశాలలను పరిశుభ్రంగా వుంచడం కోసం రోజుకు 12 గంటలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.వారి న్యాయమైన డిమాండ్లను



నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నార్ల పరుశరాములు, ఉమాది నాగేశ్వరరావు, ఎస్‌కె.రసూల్, జానకి, పలువురు స్వీపర్లు పాల్గొన్నారు.

కేసీఆర్ అనాథలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సీఎం కేసీఆర్ అనాథలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.. శనివారం రాష్ట్ర ప్రభుత్వం అనాథ పిల్లలకు అనేక హామీలు ఇచ్చి 8 సం 8 నెలలు అవుతున్న ఒక్క హామీ కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని తక్షణమే అనాథలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు ఇటుకల రమేష్, ఏపూరి సత్యరాజు మాదిగల ఆధ్వర్యంలో జరిగిన అనాథల హరిగోశ నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు ప్రభుత్వమే అమ్మానాన్న అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జూన్ 23, 2015 లో అనాథల కోసం ప్రత్యేకంగా జిల్లాకు ఒక గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామని వారికి ప్రభుత్వమే ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తుందని అందుకు మొట్ట మొదటగా యాదగిరిగుట్టలో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించి ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని ఆహ్వానించి ప్రారంభిస్తానని భరోస ఇచ్చి నేటికీ 8 ఏండ్ల 8 రోజులు కావస్తుందన్నారు.అయినా నేటికి అమలుకు నోచుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య, ఎంఎస్‌పీ మునగాల మండల ఇన్‌చార్జి లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సోమపంగుఅశోక్, పట్టణ నాయకులు ఇటుకల రమేశ్, ఏపూరి సత్యరాజు, పందిలక్ష్మయ్య, కర్లరాజు, చిన్నారులు ఏపూరివినయ్, కుడుముల సాత్విక్, ఏపూరివిజయ్, కలకొండబాల, తాళ్ళపాకచిన్ను, పిడమర్తి వరుణ్, ఏపూరి విహాస్, కృష్ణ, చెర్రీలు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు దుడుగు లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఐదువేల కోట్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాలేజీ వసతి గృహాల మెస్ చార్జీలను 1500 నుండి 3000 వరకు పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను 1100 నుండి 2000 రూపాయల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల కోసం 300 కాలేజీలను నూతనంగా ప్రారంభించాలన్నారు. బీసీల జనాభా ప్రాతిపదికన 120 బీసీ గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గుండు వెంకటేశ్వర్లు, సింగం లక్ష్మీనారాయణ, సత్యం, ఖమ్మంపాటి దుర్గా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన షేక్ బీక్యా కుమారుడు సైదులు పురుగుల మందు తాగి నల్లగొండలోని నవ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య శనివారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో లారెన్స్, కర్నాటి నాగరాజు, ఏర్పుల శ్రీశైలం, షేక్ ఇమామ్ పాల్గొన్నారు.

అనాథలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అనాథ పిల్లలకు అనేక హామీలు ఇచ్చి ఎనమిది సంవత్సరాల ఎనమిది నెలలు అవుతున్న ఒక్క హామీ కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని తక్షణమే హామీలను అమలు చేయాలని ఎంఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల ఇన్‌చార్జి బొజ్జ దేవయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన జిల్లా కేంద్రంలో అనాథల హరిగోశ నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు బొజ్జ నాగయ్య, బొజ్జ లింగస్వామి, బొజ్జ శ్రీను, బొజ్జ జలంధర్, బీపంగి గణేష్, బొజ్జ సైదులు, బొజ్జ ప్రశాంత్, బొజ్జ దేవి ప్రసాద్, బొజ్జ రాములమ్మ, గద్దపాటి లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో సీపీఐ(ఎం) జెండా ఎగరేస్తాం

చిట్యాల : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించి జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. శనివారం గుండ్రాంపల్లి గ్రామ శాఖ సమావేశం జోగు లక్ష్మయ్య అధ్యక్షతన



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పేద ప్రజలకు అండగా అనునిత్యం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థిని 2024 ఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య, ప్రజల మధ్య విభజన పెంచే ప్రయత్నాలు అనేక మార్గాలలో కొనసాగిస్తుందన్నారు. ఈ ప్రమాదాన్ని తిప్పి కొట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 3న నలగొండ కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆపార్టీ సీనియర్ నాయకులు ఎండి జాంగిర్, శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, నాయకులు జోగు లక్ష్మయ్య, రత్నం యాదయ్య, రెడపాక మల్లయ్య, బుస్సు లింగస్వామి, బుస్సు సత్యం తదితరులు పాల్గొన్నారు.

పెంచిన సంక్షేమ హాస్టళ్లు, విద్యార్థుల మెస్ చార్జీల అమలు ఎప్పుడో..?

నవతెలంగాణ-హాలియా

పెంచిన సంక్షేమ హాస్టళ్లు, విద్యార్థుల మెస్ చార్జీల అమలు ఎప్పుడూ అమలు చేస్తారని ఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు.శనివారం పట్ట ణంలో నిర్వహించిన సమా వేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల కు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని దశల వారీగా నిర్వహించిన పోరాటం ఫలితంగా రాష్ట్ర ఆర్థిక శాఖ



మంత్రి హరీశ్‌రావు, సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ విద్యా సంవత్సరం చివరిలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు, గురుకులాలకు, కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచుతున్నామని చెప్పారన్నారు.కానీ విద్యా సంవత్సరం ప్రారంభమై జూన్ నెల మొత్తం పూర్తయినప్పటికీ సంక్షేమ హాస్టల్లో ఉండే అధికారులకు కానీ, విద్యార్థులకు కానీ పెంచిన మెస్‌చార్జీలు అమలుకాకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా బీసీ హాస్టల్ విద్యార్థులకు పాత పద్ధతిలోని అడ్మిషన్ అవకాశం కల్పించాలని కోరారు. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షుడు కార్యదర్శులు జగదీశ్, రమేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని బీఆర్ఎస్ మాల్ గ్రామ నాయకులు మాస భాస్కర్ తల్లి సుశీలమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సుశీలమ్మను శనివారం దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన కొండూరీ శ్రీనివాస్,బాదేపల్లి పులిరాజు, తదితరులు పాల్గొన్నారు.



అనాథల్ని మోసం చేసిన కేసీఆర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో అనాథ పిల్లలను ఆదుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు ఇచ్చి నేటికీ 8ఏండ్ల 8 రోజులు అవుతుందని ఆవేదన వ్యక్తం చేసి అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనాథల అరిగోస నిర్వహిస్తున్నామని మానవత ఉద్యమాల పితామహుడు మహా జననేత మందకృష్ణ మాదిగ అన్నారు.శనివారం స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ వద్ద మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్పీ)జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్న మాదిగ ఆధ్వర్యంలో అనాథల అరిగోస దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమ్మానాన్నలు లేని అనాథలకు సీఎం కేసీఆర్ అన్ని తానవుతానని చెప్పి వారికి స్మార్ట్ కార్డులు, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, వైద్యం,గురుకుల పాఠశాలలు, రూ.4 వేల నుండి రూ.5 వేల పెన్షన్ ఇలాంటి హామీలు ఇచ్చి విస్మరించాడని ఆరోపించారు.కనీసం అనాథలను ఆదుకోలేని కేసీఆర్ బంగారుతెలంగాణ ఎలా మారుస్తారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు ఎర్రవీరస్వామి, కనుకుంట్ల వెంకన్న, పుట్టల మల్లేష్, పెదమర్తి నాగేశ్వరి, గార కనకయ్య, బొడ్డు విజయ్‌కుమార్,బొజ్జవెంకన్న, మామిడి కర్నాకర్, బత్తులవెంకటరాములు, తాటిపాముల నవీన్, చెరుకుపల్లిసతీష్, గోపి, దాసరి వెంకన్న చింతలచెరువు శంకర్, మిరియాల చిన్ని పాల్వాయి వెంకటేష్, అనాథ పిల్లలు భూమి, స్రవంతి, అనిత, నాగరాజు, హరీష్, కవిత, నాగచైతన్య, శ్రీదేవి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ సబ్‌సెంటర్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీలో గల ఇందిరానగర్ లో స్త్రీ శక్తి భవనం పక్కన రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్య సేవలు అందించే లక్ష్యంతో బస్తీ దావఖానాలు, పల్లె దావఖానాలు ఏర్పాటు చేసిందన్నారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . మున్సిపాలిటీ పరిధిలో గల వెంచర్లలో 10 శాతం భూమి ప్రజల సౌకర్యార్థం కొరకు ఉన్న భూములను కొందరు వ్యక్తులు అన్యక్రాంతం చేస్తున్నారని శనివారం రోజున నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభివృద్ధి పనులు శంకుస్థాపనకు చేయడానికి వచ్చిన సందర్భంలో కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ జుట్ట పద్మ బొందయ్య, పందిరి గీత, స్థానిక నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్ చిత్రగంటి ప్రవీణ్ కుమార్, షీలా సత్యనారాయణ, గంటా శ్రీనివాస్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అనాథల అరిగోస దీక్ష

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అనాథలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అనాథల అరగోస దీక్ష కార్యక్రమాన్ని అనాథ పిల్లలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరు సోమన్న మాదిగ మాట్లాడారు.రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు ప్రభుత్వమే అమ్మానాన్న అవుతుందన్నారు.సీఎం కేసీఆర్ అనాథలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్పీ) ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వేముల వెంకన్న, ఎమ్మార్పీస్ మండల కమిటీ నాయకులు పడిశాల ప్రశాంత్,అరకంటి మల్లయ్య,పోతరాజు లక్ష్మయ్య,గద్దల అనుదీప్,బోడసాయి,అనాథపిల్లలు ధీరజ్, అవినాష్, అభిలాష్, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు.శనివారం 'మనఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం వింజమూర్ గ్రామంలో రూ.1.69కోట్ల అభివృద్ధి పనులకు,ధైర్యపూరి తండాలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథతో ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరందిస్తామన్నారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందన్నారు.దేశంలో, రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నాయన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని తెలిపారు.నియోజకవర్గంలో 120 తండాలను గ్రామ పంచాయతీలు చేసింది సీఎం కేసీఆరేనన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్,వింజమూరి సర్పంచ్ దండేటికార్ లలితాబాయిమోహన్,ధైర్యపూరితండా సర్పంచ్ బలసింగ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి,ప్రధానకార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు,వర్కాల గ్రామసర్పంచ్ వింజమూరి రవి, ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్,ఉజ్జిని రఘురాం రావు,ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్,ఎస్సీ



సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, మహిళా అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతిరెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరెకంటి మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య,బీఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రంయాదవ్, దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్, కుంభం శ్రీశైలంగౌడ్,బొడ్డుపల్లి కృష్ణ,బిచ్యానాయక్,చందర్‌నాయక్,ఈరటి మల్లేష్,కేశగోని రవీందర్, బాదేపల్లి పులిరాజు,కాయితి బచ్చిరెడ్డి,దాసరి తిరుపతయ్య, గంటెలఆంజనేయులు, రాటకొండప్రసాద్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య,రమేష్, చందర్,రాములు,ఎండి.ఖాలేద్, సిమర్ల శ్రీనుయాదవ్, రాములు,వీరయ్య, పంచాయతీరాజ్ ఏఈ జీవన్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పగడాల మొత్తం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని మాల్ వీటీనగర్ పట్టణంలో మూడేండ్ల నుండి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ, తన తండ్రి పేరు ఉన్న పావురాల కనకయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంతోమంది అనాథలు, వృద్ధులు వితంతువులకు నిరుపేద కుటుంబ సభ్యులకు ఆసరాగా వండుకుంటూ తన వంతు సహాయ సహకారాలు తీసుకున్నాడు.శనివారం తన జన్మదిన వేడుకల సందర్భంగా ఉదయం ఉడతల భిక్షంగౌడ్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి ఉచిత టిఫిన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఎంతోమందికి టీవీ ,మలేరియా,డెంగ్యూ, హార్ట్‌కు సంబంధించిన రోగాలను పరీక్షించి తగిన మందులను అందజేశారు.ఎంతోమంది అభిమానులు యువకులు వచ్చి సమాజ సేవకుడు పగడాల ముత్తు సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వృద్ధులు,వితంతువులు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి సంజీవిని హాస్పిటల్స్ సిబ్బంది డాక్టర్లు పొగడాల కనకయ్య. మెమోరియల్ ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో చోరీ

నవతెలంగాణ-చిలుకూరు

మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో చోరీ జరిగినదని ఆలయ నిర్వాహకుల తెలిపారు.వివరాల్లోకెళ్తే..శనివారం తెల్లవారుజామున రెండు గంటల 30 నిమిషాల సమయంలో చోరీ జరిగిందని సీసీపుటేజీల ద్వారా చూశాం.దొంగలు ముసుగుతో చెద్దర్లు కప్పుకొని ఉండడం వలన మోకాలు సరిగా కనబడడం లేదు.హుండీని ఎత్తుకెళ్లి చిలుకూరు శివారులోని జానకినగర్ స్టేజి వద్ద పగులగొట్టి రూ.1.50 లక్షలను చోరీ చేశారు.

ఎంసీపీఐయూ జాతీయ కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈనెల 28 నుండి ఆగస్టు ఒకటి వరకు హైదరాబాదులో జరిగే ఎంసీపీఐయూ జాతీయ కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు.శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఆ పార్టీ జాతీయ కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న 15 రోజుల కింద కంటి ఆపరేషన్ చేయించుకోవడంతో వారి నివాసానికి వెళ్లి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.నజీర్ పాల్గొన్నారు.

మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమానికి శ్రీకారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ వనిత డైమండ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు శ్రీకారం చుట్టారు. డాక్టర్స్ డేను నిర్వహించి బ్రెడ్, కేకు వితరణ చేశారు.మీల్స్ ఆన్ వీల్స్ శనివారం (1వ రోజు)దాతలు గుండా దుష్యంతు పుట్టినరోజు పురస్కరించుకొని... కీర్తిశేషులు బాల సర్వయ నాయుడు 20 వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారుడు బి. ఎం. నాయుడు కుటుంబ సభ్యులు ధర్మపత్ని బాల వెంకటరమమ్మ బాల సత్యనారాయణ కామేశ్వరమ్మ బాల శ్రీనివాస్ నాయుడు సుజాత తాళ్ల వీరప్ప గూడెం సర్పంచ్, లయన్ బాల నాగమణి బాల ధనుంజయ నాయుడు రజిత బాల జానకి రాములు వెంకటలక్ష్మి బాల రమేష్ సాయి కుమార్ కుటుంబ సభ్యులు సభ్యులందరూ కలిసి మొదటి రోజు నుండి ఆరు రోజులు ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమానికి దాతృత్వం వహించడానికి ముందుకు వచ్చారు. వనిత డైమండ్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ రాయపూడి ఆశాలత ఐదు రోజులు ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమానికి దాతగా ముందుకు రావడం జరిగిందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనిత డైమండ్ లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మా శెట్టి. గీత డైమండ్ కోశాధికారి సామ సంతోషి, మిర్యాలగూడ వనిత డైమండ్ క్లబ్ సభ్యులందరూ లయన్ జెడ్ సి ఏచూరి భాగ్యలక్ష్మి లయన్ ఏచూరి మురహరి ఎం జి ఎఫ్ భాస్కర క్లబ్ ఫౌండర్ లయన్ ఎనగండ్ల లింగయ్య కార్యదర్శి, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, లయన్ బి ఎం నాయుడు సామా శ్రీనివాస్ వాలంటరీలు రఫీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

సూర్యాపేటకలెక్టరేట్ :కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికులంతా ఐక్య పోరాటాలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌ఎల్.పద్మ పిలుపునిచ్చారు.శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గులాం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గాన్ని నిలువు దోపిడీకి గురి చేస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు కనీసవేతనాలు లేవన్నారు.ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని,కేజీబీవీ, మోడల్‌స్కూల్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి బేసిక్ వేతనాన్ని నిర్ణయించి, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కోరారు.ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి భూక్యా రాంజీ, సహయ కార్యదర్శి కాసర్ల దుర్గయ్య,కోశాధికారి వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు జీవన్‌కుమార్, వాజీద్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో రైళ్లను ఆపడం పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మీదుగా వెళ్తున్న పలు రైళ్లు మిర్యాలగూడలో నిలుపుదలకు రైల్వే అధికారులు అనుమతించడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్‌నాయక్, యాదవ సంఘం మిర్యాలగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళియాదవ్, సామాజిక వేత్త జ్వాల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.శనివారం రైళ్లు మిర్యాలగూడ స్టేషన్లో నిలిపేందుకు అనుమతిస్తూ అధికారులు ఉత్తర్వులు జారి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్టేషన్ మాస్టర్ తరకేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమైన పలు రైళ్లు మిర్యాలగూడలో ఆపాలని కోరుతూ అనేకసార్లు ఎంపీ ఉత్తమకుమార్‌రెడ్డికి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశామన్నారు. రైళ్లు అపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు పేర్కొన్నారు. రైళ్లు ఆపేందుకు కృషి చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,ఎంపీ ఉత్తమకుమార్‌రెడ్డికి,



కృషి చేసిన బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.దీంతో పాటు రెండో ప్లాట్ ఫామ్‌పై నిలిపే రైళ్లన్నింటిని ఒకటో ప్లాట్ ఫాంపై ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్,కొండలుగౌడ్, బొర్రయ్య, సైదులు, శ్రీనివాస్, కిషన్‌నాయక్, తదతరులు పాల్గొన్నారు.